తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




గురువారం జనవరి 1 2025 | సంపుటి :03 | సంచిక :181 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## 2025 సంవత్సరానికి శుభం కార్డు

**లాభాల్లో ముగిసిన సూచీలు**



గత నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి.
పేజీ 2లో ▶

## కాశ్మీర్‌లో మంచుదుప్పటి



శ్రీనగర్,డిసెంబర్31: జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

# హైదరాబాద్‌లో న్యూఇయర్ వేడుకలు..
## పాల్గొన్న సీఎం రేవంత్, సినీనటుడు మనోజ్



హైదరాబాద్: బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి (%=వఝుత్ష్ర =వఎఎఎ%) హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు, పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రాయదుర్గంలో సినీనటుడు మనోజ్ సందడి

రాయదుర్గం మై హెూం భూజాలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సినీనటుడు మనోజ్ పాల్గొని సందడి చేశారు. ప్రజలకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. సినిమా డైలాగ్‌లు చెప్పి, డ్యాన్స్ చేసి యువతలో జోష్ నింపారు.

నగరవాసులకు సీపీ సజ్జనార్ విషెస్

హైదరాబాద్ సీపీ సజ్జనార్ నగర వాసులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నేరాల నియంత్రణలో గతేడాది ప్రజల నుంచి మంచి సహకారం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల కోసమే పోలీసులు పనిచేస్తున్నారని.. తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వివరించారు. నూతన సంవత్సరంలో అందరికీ ఆయురారోగ్యాలు ఉండాలని ఆకాంక్షించారు.
పేజీ 2లో ▶

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత బాబుదే: దేవినేని



కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు.
పేజీ 2లో ▶

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి



**ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటిఆర్ ఆవేదన**

హైదరాబాద్,డిసెంబర్31ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు.
పేజీ 2లో ▶

## ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

**వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక**



ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం,
పేజీ 2లో ▶

## జనగామలో రోడ్డు ప్రమాదం





**విజయవాడకు చెందిన వ్యక్తి మృతి**

జనగామ- సూర్యాపేట జాతీయ రహదారిపై లింగాల గణపురం మండలం వడిచర్ల సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు.
పేజీ 2లో ▶

## నగరంలో మొదలైన తనిఖీలు

**డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి**




హైదరాబాద్,డిసెంబర్31: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.
పేజీ 2లో ▶

## ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

**పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి డోలా**


2లో

## భార్యపై అనుమానంతో హత్య




భార్యా, భర్తల మధ్య అనుబంధం రోజు రోజుకు క్షీణించిపోతోంది. అనుమానం పెనుభూతంగా మారుతోంది.
పేజీ 2లో ▶

## వృద్ధులను గౌరవించుకోవడం మన బాధ్యత

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో మంత్రి దుర్గేశ్**


2లో

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల**


2లో

తెలంగాణ తెలుగు-వెలుగు — తెలుగు జాతీయ దినపత్రిక — ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం జనవరి 1 2025

## హైదరాబాద్ చుట్టూ 4 సింహాలు



GHMC విస్తరణతో ఇండియాలోనే హైదరాబాద్ అతి పెద్ద నగరంగా నిలిచింది. అందుకే గ్రేటర్ చుట్టూ 4 కమిషనరేట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. TGలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీని సెపరేట్ కమిషనరేట్ చేసి CPగా సుధీర్ బాబుకు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్–సజ్జనార్, సైబరాబాద్–M.రమేశ్, మల్కాజిగిరి–అవినాష్ మహంతిని పోలీస్ బాస్లుగా నియమించింది. ఇక HYD చుట్టూ 4 సింహాలు శాంతి భద్రతలను కాపాడనున్నాయి.

## 52 ఉపగ్రహాలు ఒకేసారి నింగిలోకి..



సోయజ్–2.1బి అనే వాహక నౌక ద్వారా రష్యా నిన్న ఒకేసారి 52 ఉపగ్రహాలను నింగిలోకి పంపింది. వోస్టోక్నీ స్పేస్పోర్టు నుంచి ఈ ప్రయోగం చేపట్టినట్లు జాతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ 'రాస్కాస్మోస్' తెలిపింది. రష్యా కక్ష్యలో ప్రవేశపెట్టినవాటిలో ఇరాన్కు చెందిన మూడు కమ్యూనికేషన్ ఉపగ్రహాలు ఉన్నాయి. వాటిలో ఒకటైన 'పాయా' బరువు 150 కిలోలు. ఇరాన్ ఇప్పటివరకూ కక్ష్యలోకి పంపించిన అత్యంత బరువైన ఉపగ్రహం ఇదే.

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడికి నిరసనగా సగర సంగం కొవ్వొత్తుల ర్యాలీ...






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జగద్గిరిగుట్ట యువజన సంఘం అద్వర్యంలో భారీ ర్యాలీ, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆల్విన్ కాలనీ సమీపంలోని శిరిడి హిల్స్ సగర సంఘం కార్యాలయం నుండి మొదలైన కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీ ఆల్విన్ కాలనీ మీదుగా జగద్గిరిగుట్ట బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సగర యువజన సంగం, సగర మహిళా సంఘం, ప్రధాన సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దేశాలతో స్నేహబంధాన్ని కలుపుకునే భారత దేశాన్ని ప్రతి దేశం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బంగ్లాదేశ్లో ఉన్న భారతీయుల పట్ల ఒక వర్గం వారు విచక్షణ రహితంగా దాడులు చేసి హత్యలు చేయడం ఇళ్లను ధ్వంసం చేయడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులను ప్రతి భారతీయుడు వ్యతిరేకించి ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన సంఘం, మహిళా సంఘం వారికి యువజన సంఘం వారు ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు.

## మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది... బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. మైనారిటీ నాయకులు సలీం, మోసిన్ ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం కూకట్పల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్ లో స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ నిర్వాకులను అభినందించారు. నూతన సంవత్సరంలో పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము మనోజ్, మస్తాన్ రెడ్డి, గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
ప్రముఖ వ్యాపారవేత్త, విశాఖపట్నం గౌతమి సంస్థల అధినేత సత్తి రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, మండల అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకటరెడ్డి బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనపర్తి గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులను కలిసి ఒకరోజు ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పుతిన్ ఇంటిపై డ్రోన్ దాడులు - పాపం ట్రంప్ !



ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. రష్యా దారికి రాకపోయినా ఉక్రెయిన్ ను దారికి తెచ్చేందుకు ఆయన బెదిరింపులకూ పాల్పడుతున్నారు. చివరికి తాము ఒప్పందానికి దగ్గరగా వచ్చాం అన్న ఆయన ప్రకటన చేసిన తర్వాత రోజే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు పాల్పడిందన్న ఆరోపణలు వచ్చాయి. అవి నిజమో కాదో కానీ రష్యానే వాటిని ప్రకటించింది.

### పుతిన్ను టార్గెట్ చేస్తే రష్యా ఊరుకుంటుందా?

పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ 91 డ్రోన్లతో దాడికి ప్రయత్నించిందని, అయితే తమ రక్షణ వ్యవస్థలు వాటన్నింటినీ కూల్చివేశాయని రష్యా ప్రకటించింది. అందుకు సంబంధించి కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయ్యిత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ ఆరోపణలను పూర్తిగా తోసిపుచ్చారు. శాంతి చర్చలను పక్కదారి పట్టించడానికి , కీవ్లోని ప్రభుత్వ భవనాలపై రష్యా భారీ దాడులు చేయడానికి సిద్ధం చేసుకున్న ఓ కారణం అని అంటున్నారు. కానీ పుతిన్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. అమెరికా అధ్యక్షుడికీ చెప్పారు.

### ట్రంప్ ప్రయత్నాలపై ప్రభావం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతి ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ఆరోపణలు ఒక పెద్ద అడ్డంకిగా మారాయి. పుతిన్ స్వయంగా ట్రంప్కు ఫోన్ చేసి ఈ దాడి గురించి చెప్పడంతో, ట్రంప్ తొలుత తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది శాంతి చర్చల వాతావరణాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని ఆయన మండిపడ్డారు. అయితే, ట్రంప్ ఈ విషయాన్ని విచారిస్తామని చెబుతూనే, శాంతి ఒప్పందం 95 శాతం పూర్తయిందని, త్వరలోనే ముగింపు వస్తుందనే ఆశాభావాన్ని ఇంకా వ్యక్తం చేస్తూనే ఉన్నారు. కానీ నిజంగా దాడులు జరిగి ఉంటే.. ట్రంప్ ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది.

### రష్యానే గేమ్ ఆడుతోందా ?

డ్రోన్ దాడులు చేసినందున చర్చల వైఖరిని మరింత కఠినతరం చేస్తామని రష్యా ప్రకటించింది. ఉక్రెయిన్ మరింత భూభాగాన్ని వదులుకోవాలని లేదా రష్యా కోరుకున్న కఠిన షరతులకు ఒప్పుకోవాలని ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. నిజానికి రష్యా తరపున ట్రంపే మాట్లాడుతున్నారని అనుకోవాలి. తమపై దాడి జరిగిందని చెప్పడం ద్వారా అంతర్జాతీయంగా సానుభూతి పొందడం మరియు భవిష్యత్తులో ఉక్రెయిన్పై చేసే తీవ్ర దాడులను సమర్థించుకోవడం రష్యా ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉక్రెయిన్ వద్ద నుంచి కొన్ని భూభాగాలు పొందాలని పుతిన్ ప్లాన్ చేస్తున్నారు. వాటిని అప్పగిస్తే తప్ప శాంతి ఒప్పందం సాధ్యం కాదు. ప్రస్తుత పరిస్థితి చూస్తూంటే.. 2026లోనూ రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నాన్ స్టాప్ గా కొనసాగే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.


# న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం తాగిన వారిని ఉచితంగా ఇంటి వద్ద దించుతారట!

**– న్యూఇయర్ వేళ మందు బాబులకు గిగ్ వర్కర్స్ యూనియన్ ఉచిత రవాణా సేవలు**
**– నేటి రాత్రి 11 గంటల నుంచి 1 గంట వరకు అందుబాటులో వాహనాలు**
**– సేవల కోసం ప్రత్యేకంగా 500 వాహనాలు సిద్ధం చేసిన యూనియన్**
**– హైదరాబాద్లోని త్రై కమిషనరేట్ల పరిధిలో సేవలు పొందే అవకాశం**
**– ఉచిత రైడ్ కోసం 8977009804 నంబర్ను సంప్రదించాలని సూచన**



నూతన సంవత్సర వేడుకల వేళ మద్యం సేవించి వాహనాలు నడిపే వారి వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ఫాం వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) కీలక నిర్ణయం తీసుకుంది. న్యూఇయర్ పార్టీల్లో మద్యం తాగిన వారు సురక్షితంగా ఇళ్లకు చేరుకునేందుకు ఉచిత రవాణా సేవలను అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సేవలు డిసెంబర్ 31 రాత్రి (ఈ రోజు) 11 గంటల నుంచి అర్ధరాత్రి 1 గంట వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఎక్కడైనా ఈ సేవలను వినియోగించుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా క్యాబ్లు, ఆటోలు, ఎలక్ట్రిక్ బైక్లతో కలిపి మొత్తం 500 వాహనాలను సిద్ధం చేసినట్లు యూనియన్ ప్రతినిధులు వెల్లడించారు. పార్టీల అనంతరం సురక్షితంగా ఇంటికి వెళ్లాలనుకునే వారు, తమకు ఉచిత రైడ్ కావాలని కోరుతూ 8977009804 నంబర్కు ఫోన్ చేయాలని సూచించారు.
మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలను నివారించి, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడమే తమ ప్రధాన ఉద్దేశమని టీజీపీడబ్ల్యూయూ పేర్కొంది. నగర వాసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని యూనియన్ ఆకాంక్షించింది. తాగిన మైకంలో డ్రైవింగ్ చేసే బదులు, తమ ఉచిత సేవలను వినియోగించుకోవాలని కోరింది.

# కూకట్పల్లి వివేకానంద నగర్లో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా మహా పడిపూజ మహోత్సవం...



– పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ముఖ్య అతిథులు ప్రజలు....





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో 34వ వార్షిక మండల పూజా మహోత్సవాలు గత ఐదు రోజులుగా ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వేలాది భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నాదం మధ్య నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో భక్తుల భక్తి ఉత్సాహం వెల్లివిరిసింది. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పుష్పాల అలంకరణలు, విద్యుత్ దీపాలతో అలంకరించగా, స్వామివారి సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మికంగా పరవశింపజేశాయి.
ఈ మహోత్సవానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, శాసనమండలి సభ్యులు కురుమయ్య గారి నవీన్ రావు, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, పలువురు కార్పొరేటర్లు బిజెపి నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.
రాజకీయాలకు అతీతంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, పత్రికా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.
ఈ సందర్భంగా తమ ఆహ్వానాన్ని మన్నించి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు, పోలీసు అధికారులకు, పత్రికా ప్రతినిధులకు,అయ్యప్ప స్వామి భక్తులకు మరియు స్థానిక ప్రజలందరికీ ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ

### -నాగు ఆధ్వర్యంలో ఘనంగా వై శ్రీను జన్మదిన వేడుక



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి, రాజమహేంద్రవరం):**
రాజమహేంద్రవరం కార్పొరేషన్ జనసేన పార్టీ అధ్యక్షులు వై శ్రీను జన్మదినోత్సవం సందర్భంగా జనసేన అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త రావాడ నాగు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అనపర్తి గ్రామదేవత వీరుళ్ళమ్మ తల్లి దర్శనం చేసుకుని అనంతరం రావాడ నాగు ఆధ్వర్యంలో అనపర్తి శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, ఇతర నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తేతలి నారాయణరెడ్డి,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఇందల వీరబాబు, ఎన్ ఆర్ కే ప్రసాద్, గిరిజాల సత్తిబాబు, యానాల కొండయ్య, టి ఆదినారాయణ, కె రామారావు, మురళి, ఎలుగుబంటి సత్య సురేంద్ర, శివ, కోర్ల సతీష్, దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్యం,బాలు,కాపవరం చిన్న తదితరులు పాల్గొన్నారు.

# అటెన్షన్ ఆదాయం మాయలో గీత దాటిపోతున్న ఇన్‌ఫ్లూయన్సర్స్

సోషల్ మీడియా ప్రభావం పెరిగిన తర్వాత 'ఇన్‌ఫ్లుయెన్సర్' సంస్కృతి వేగంగా విస్తరించింది. కానీ కొంత మమంది భావ ప్రకటనా స్వేచ్ఛను ఆసరాగా చేసుకుని కొందరు బాధ్యతారహితంగా వ్యవహరిస్తుండటం సమాజానికి ఆందోళన కలిగించే విషయంగా మారుతోంది. భారత రాజ్యాంగం మనకు భావ ప్రకటనా స్వేచ్ఛను కల్పించింది, కానీ అది పరిమితులు లేనిది కాదు. ఒక ఇన్‌ఫ్లుయెన్సర్‌కు లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్నప్పుడు, వారు మాట్లాడే ప్రతి మాట సమాజంపై, ముఖ్యంగా యువతపై బలమైన ముద్ర వేస్తుంది. కేవలం వ్యూస్ కోసం, సంచలనం కోసం దేశ ప్రతిష్టను దిగజార్చడం లేదా మతపరమైన మనోభావాలను గాయపరచడం చేస్తున్నారు. సమాజాన్ని కించ పరుస్తున్నారు.

### విలువల కంటే క్లిక్ బేట్ కే ప్రాధాన్యత:




ప్రస్తుతం సోషల్ మీడియాలో అటెన్షన్ ఎకానమీ నడుస్తోంది. అంటే ఎవరికైతే ఎక్కువ అటెన్షన్ వస్తుందో వారికి అంత ఆదాయం వస్తుంది. ఈ క్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, దేవుళ్లను కించపరచడం లేదా వ్యవస్థలను తప్పు పట్టడం , వావి వరుసలు లేని జోకుల ద్వారా త్వరగా పాపులారిటీ సంపాదించవచ్చని కొందరు భావిస్తున్నారు. ఈ షార్ట్ కట్ పద్ధతి వల్ల సమాజానికి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. విద్వేషం పెరగడమే కాకుండా, తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తోంది. బాధ్యతాయుతమైన ఇన్‌ఫ్లుయెన్సర్లు సమాజానికి దిశానిర్దేశం చేయాలి కానీ, దారి తప్పించకూడదు.

### చట్టాలు వర్తిస్తాయి !

సోషల్ మీడియా అంటే చట్టాలకు అతీతమైన ప్రపంచం కాదు. ఐటి చట్టం , కొత్తగా వస్తున్న డిజిటల్ మీడియా నిబంధనల ప్రకారం.. దేశ సార్వభౌమాధికారానికి, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో చాలా మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు కోర్టు మెట్లు ఎక్కడం, వారి అకౌంట్లు డిలీట్ అవ్వడం మనం చూస్తున్నాం. వ్యక్తిగత ఎదుగుదల కోరుకోవడంలో తప్పు లేదు కానీ, అది సమాజ క్షేమానికి వ్యతిరేకంగా ఉండకూడదు. నా అన్వేషణ..అన్వేష్ ఒక్కడే కాదు.. చాలా మంది ఉన్నారు.

### వీక్షకుల బాధ్యత కూడా ముఖ్యం

ఇన్‌ఫ్లుయెన్సర్ల దారి తప్పడానికి వీక్షకులు ఇచ్చే ప్రోత్సాహం కూడా ఒక కారణం. వివాదాస్పద కంటెంట్‌ను చూసినా, షేర్ చేసినా వారికి మరింత బలం చేకూరుతుంది. సమాజానికి మేలు చేసే, జ్ఞానాన్ని పంచే వ్యక్తులను ఆదరించడం ,తప్పుడు దారిలో నడిపించే వారిని డిజిటల్ బాయ్ కాట్ ద్వారా తిరస్కరించాలి. అలా చేస్తే సోషల్ మీడియాలో ఒక ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తీసుకురాగలం. ప్రతి ఇన్‌ఫ్లుయెన్సర్ తన కెమెరా ముందు మాట్లాడే ముందు, తన మాట లక్షలాది ఇళ్లలోకి చేరుతుందనే కనీస సామాజిక బాధ్యతను గుర్తించాల్సి ఉంది. సోషల్ మీడియా యుగంలో విలువల్ని కాపాడుకోవడం చాలా కష్టం. కానీ అదే కారణంతో అన్నీ తెంపేసుకుని రోడ్డు మీద పడిపోకూడదు.

# శ్రీరామ దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు



**తెలుగు వెలుగు, హైదరాబాద్,డిసెంబర్ 31:** పవిత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా.. తెలంగాణ బజరంగ్ సేన అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో గౌలిగూడ లోని శ్రీరామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ఈ సందర్భంగా శ్రీరాముని దివ్య ఆశీస్సుల కోసం ప్రార్థించి, ప్రగాఢ భక్తి శ్రద్ధలతో పూజలు, అర్చనలు చేశారు. తెలంగాణ ప్రజలు, దేశ ప్రజలు శాంతి, సౌభాగ్యం, శ్రేయస్సు కోసం ఆయన ప్రార్థించారు. బలమైన ఆధ్యాత్మిక విశ్వాసాన్ని, భారతదేశ సాంస్కృతిక, మతపరమైన సంప్రదాయాల పట్ల ఆయనకున్న నిబద్ధతను ప్రతిబింబింపచేశారు. రాజు యాదవ్, కిరణ్, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం లోనీ చట్టాలు ఎవరిని రక్షిస్తున్నాయి..?

**– పోలీస్ భాస్ ఆదేశాలు ప్రకటనల కే పరిమితం**
**– రిసార్ట్స్ నందు యదేచ్ఛగా మారు మ్రోగుతున్న డీజేల గోల – గోల**

**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్, 31** రాజ్యాంగం నందు పొందు పర్చిన చట్టాలను మంచివారి కంటే తప్పుచేసిన వారికే ఎక్కువగా ఉపయోగ పడుతున్నాయని విద్యావంతులు, పరశీలకులు ఆందోళన చెందుతున్నారు.

వికారాబాద్ జిల్లాలో కొత్త సంవత్సరం వేడుకలు జరుపు కొనేందుకు ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా నియమాలు, నిభందనలు పాటించాలని, మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్పీ స్నేహా మెహ్రా జిల్లా పరిధిలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకొనే వారందరు, రిసార్ట్స్, ఫామ్ హౌస్ లు, హోటల్స్, బార్ & రెస్టారెంట్స్ ఈవెంట్స్ నిర్వహించే తాత్కాలిక టెంట్స్, గుడారల యందు జరుపుకునే వేడుకల్లో డీజేల చప్పుడు, మత్తుపధార్తాలు, అస్లీల నృత్యాలు, తాగి వాహనాలు నడపరాదని ఎస్పీ ఆదేశించారు. ఈ ఆదేశాల ను బేకాతర్ చేస్తూ కొందరు వ్యక్తులు రిసాట్స్, ఫామ్ హౌస్ ల నందు డీజేలు పెట్టి అనంతగిరుల చుట్టురా వెలసిన రిసాట్స్ నందు యదేచ్ఛగా అడవిలో ని జంతువులు, సమీపంలో ఉన్న గ్రామాలలో శబ్దము హోరెత్తిస్తూ బుధవారం మధ్యాహ్న లోపే న్యూ ఇయర్ వేడుకలు జోరందుకున్నాయి. ఈ తాతంగాన్ని కళ్ళ తో చూస్తూ... చెవులకు వినవచ్చిన అదుపులో పెట్టాల్సిన పోలీస్ యంత్రాంగం తమకు కనపడలేదు, వినపడలేదు, చూడనులేదు, చూచిన తామేమి చేయలేము అన్నట్లుగా వదిలి వేస్తున్నారు... అంటూ పలుగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రిసార్ట్స్ యాజమాన్యలతో పోలీసులు ములాకత్ అయ్యారని, ప్రతి సంవత్సరం ఇదే తంతు అంటూ సర్దుకుపోవడమే మావంతు ప్రశ్నిస్తే తమపై ప్రతాపం చూపుతారనె భయాన్ని



వ్యక్తతం చేస్తున్నారు. వికారాబాద్ అంతగిరులు ఒక్కప్పుడు ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లిందని చరిత్రలో చదువుకుంటే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డాక గిరుల పరిసరాల ప్రాంతాలలో విలాసవంతమైన రిసాట్స్, ఫామ్ హౌస్ కల్చర్ పెరిగింది. ఈ ప్రాంతం హైదరాబాద్ కు దగ్గరలో ఉన్నందున కాంక్రిట్ జంగల్ నందు జీవిస్తున్న జనాలు బోరుకొట్టి సరదాగా కొందరు, సక్కిచేసుకొని దోస్తులు కొందరు వస్తున్నారు. ఇదే అవకాశంగా భావించిన కొందరు అనుమతులు లేకుండా రిసాట్స్ పేరుతో తాత్కాలిక డేరాలు వేసి అక్రమంగా వ్యాపారం చేస్తున్నారు. ఈ గుడారల్లో ఈవెంట్స్ ల పేరుతో అమ్మాయిలు అస్లీల నృత్యాలు, తోపాటు వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి, కొన్నిసార్లు సార్లు ఎస్ ఓ టి పోలీసుల టీమ్ పైనే దాడికి దిగిన సంఘటలు జరిగినప్పటికి, పొలిటికల్ వత్తిడితో కేసులు మ్యాపిచేసినట్లు, ఎఫ్ ఐ ఆర్ ను చెత్త బుట్టలో వేసిన సంఘటనలు ఉన్నాయి. రిసాట్స్ నిర్వాహకులు వారి పలుకుబడిని ఉపయోగించి కేసులు లేకుండానే అరెస్ట్ అయ్యిన వ్యక్తులు బయటికి వచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈవెంట్ తరువాత సరదాల కోసం వచ్చిన పర్యాటకులను అనంతగిరి అడవులకు రాత్రిపూట పంపే యోచనలో రిసార్ట్స్ యాజమాన్యం ముందస్తు ప్రణాళికలు వేసుకుంనట్లు సమాచారం. వచ్చే జంటలకు ముందుగానే టార్చ్ లైట్లు పంపిణీ చేసింట్లు తెలిసింది.



కోటిపల్లి మండలం: మోత్కుపల్లి, దారుర్ మండలం: కేరెల్లి,సర్పంపల్లి,జైదు పల్లి,గొట్టిముక్కల, ఇబ్బనూరు, నర్సాపూర్, గడ్డమీది గంగారం, కుక్కిందా, మున్నూరు సోమారం, నాగసాన్ పల్లి, కోట్ పల్లి, సర్పన్ పల్లి చెరువుల సమిపాల్లో జోరుగా న్యూ ఇయర్ వేడుకలు ఇల్లిగల్గా మద్యం అమ్మే అనుమతులు లేకుండానె ఏరులై పారనుందని స్థానికులు చెప్పటం కోసమేరుపు. దారూర్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది తక్కువ పరిది ఎక్కువకావడం తో నిఘా కొరవడిందని, ఎక్కువ రిసాట్స్ పామ్ హౌస్ లు ఈ పిఎస్ పరిధిలో ఉన్నాయి. న్యూ ఇయర్ వేడుకలకు వికారాబాద్ చుట్టూరా ఉన్న అన్ని రిసార్ట్ లలో డీజేలు సిద్ధంగా ఉన్నాయి, పోలీస్ అధికారుల ఆదేశాలు కేవలం ప్రకటనలకే పరిమితం అని ప్రజల్లో చర్చ జరుగుతుంది. పోలీసులు తమపై ఉన్న ఆరోపనల్ని తొలగించు కోవాలంటే 2026 లో నిర్వహించే వేడుకల్లో తప్పుచేసిన వారిపై ఉక్కుపాదం మోపితే తప్పా... రక్షక భట నిలయాలపై నమ్మకం ఏర్పడదని పలు గ్రామాల యువత పేర్కొంటున్నారు. గతం 2024 డిసెంబర్ 31 రాత్రి కి ముందు రోజు పోలీసులు ఇలాంటి ప్రకటనలు చేశారు. కానీ క్షేత్ర స్థాయిలో అక్రమంగా అన్ని కతువులు జరిగాయాని, 2026 లో నూతన ఎస్పీ గారు కొత్త ఓరవడి తో ముందుకు వెళ్లుతారని అందరు ఆశిస్తున్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా మహా పడిపూజ,అరాట్ ఉత్సవం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం 34వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల పూజా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం హరిహరపుత్ర శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తి విగ్రహానికి ఆరాట్ ఉత్సవం ఘనంగా నిర్వహించి పడి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా పడిపూజ కార్యక్రమంతో పాటు 18 కరశాల పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, బిజెపి సీనియర్ నాయకులు కార్పొరేటర్లు పెద్ద ఎత్తున భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా భక్తులందరూ మహా పడి పూజలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడంతో పాటు అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల పట్ల సేవాభావం పార్టీ పట్ల అంకిత భావం ఉన్నవారిని గెలిపించుకోండి... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**





పార్టీ పట్ల అంకితభావం పేద ప్రజల పట్ల సేవా భావం ఉన్న వ్యక్తులనే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కార్పొరేటర్లుగా గెలిపించుకోవాలని టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండిరమేష్ పిలుపునిచ్చారు. అయన బుధవారం నియోజకవర్గ పరిధిలోని బేగంపేట డివిజన్ ప్రకాష్ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. తన దృష్టికి వచ్చిన వాటర్ డ్రైనేజీ వంటి సమస్యలపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు .డివిజన్ లు చిన్నవి కావడం వల్ల పనులు త్వరగా పూర్తవుతాయని అధికారులు అందుబాటులో ఉంటారని రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు పట్ల ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని తద్వారా ప్రజల్లో సానుకూలత పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య ,రమేష్, బాలు, టోచర్ , జాన్,నర్సింగ్ రావు,రమాదేవి ,విశాల్, కరుణాకర్ ,భరత్, పర్వీజ్ ,సురేష్ ,అలీ ,అరుణ్, నరేష్, శ్రావణ్ , ముఫ్తీ అమర్, ఆలం, హఫీజ్ రహ్మతుల్, ఇమ్రాన్, అజీమ్, మునావర్, ఇర్షాద్, షారుక్, సికందర్, సోహలి ,ఇమితాజ్, హఫీజ్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం వేడుకలు.. మందుబాబులకు సీపీ సజ్జనార్ హెచ్చరిక

**– మద్యం తాగి వాహనాలతో రోడ్లపైకి వస్తే ఉపేక్షించేది లేదన్న సజ్జనార్**
**– భారీ జరిమానాతో పాటు వాహనాలను జప్తు చేస్తామని హెచ్చరిక**
**– ర్యాష్ డ్రైవింగ్, న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్న సజ్జనార్**

మద్యం సేవించి వాహనాలతో రోడ్లపైకి వస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వాహనాలను జప్తు చేస్తామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో సజ్జనార్ మద్యం సేవించి వాహనాలు నడిపేవారికి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి కీలక సూచనలు జారీ చేశారు. నగరంలోని 120 ప్రాంతాల్లో ఈ రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని అన్నారు.



మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు వాహనాలను జప్తు చేస్తామని స్పష్టం చేశారు. జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అతివేగంగా, ప్రమాదకరంగా వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకలను ఒక మధుర జ్ఞాపకంగా మలుచుకోవాలని, విషాదంగా మార్చుకోవద్దని హితవు పలికారు.

### భారీ వాహనాలపై నిషేధం

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో పోలీసులు ఆంక్షలు విధించారు. ఫ్లైఓవర్లు మూసివేయనున్నారు. భారీ వాహనాల ప్రవేశంపై ఈ రాత్రి నుంచి నిషేధం అమలులోకి వస్తుంది. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డులో వాహనాలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. ఈవెంట్స్ జరిగే ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు.
ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో మహిళల భద్రతకు షీ టీమ్స్ విధుల్లో ఉండనున్నాయి.

# రైతుబంధు వెయ్యరా...?

**– డిసెంబర్ నెల లాస్ట్ వచ్చిన రైతుబంధు వేయలేని అసమర్థత ప్రభుత్వం..**
**– అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున...**
**– రైతులను వేధిస్తున్న రేవంత్ రెడ్డి...........**



రేవంత్ రెడ్డి మీరు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న కూడా ఇంతవరకు రైతుబంధు వేయకుండా కనీసం యూరియా బస్తాలు ఇవ్వకుండా, రైతులను ఎన్ని రోజులని గోసపెడతారు. మీకు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే జనవరి ఫస్ట్ కు రైతుబంధు వేయండి. రైతులు ఈ యాసంగి పంటలో, వరి నాట్లు వేసుకుంటారు కాబట్టి యూరియా బస్తాలు సప్లై చేయండి. అని టి ఆర్ యెస్ పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంగడి బస్వరాజు డిమాండ్ చేసారు. మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కెసిఆర్ ని టార్గెట్ చేసుకొని తిట్టడం తప్ప మీరు చేసింది ఏమీ లేదు. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీల గురించి మరియు 420 హామీల గురించి అడుగుతే, పండ పెట్టి తొక్కుతా, పేగు మెడల వేసుకుని ఊరేగుతా! లాగులో తొండలు విడుస్తా!! అనే మాటలు మరిచిపోయి, ఇప్పటికైనా నూతన సంవత్సరంలో, ఆరు గ్యారెంటీలు 420 హామీ లు, అమలు చేసే విధంగా మీకార్యచరణ ఉండాలని, భారత రాష్ట్ర సమితి తరపున డిమాండ్ చేస్తున్నామ

# ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

**– ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల**

తెలుగు వెలుగు, హైదరాబాద్,డిసెంబర్ 31: నిజాయితీ, నిబద్ధతతో విధులను నిర్వర్తించాలని ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల అన్నారు. అప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. నారాయణగూడ లోని ఐపిఎంలో ల్యాబ్ అటెండెంట్గా 33 సంవత్సరాలు పనిచేసి పదవి విరమణ పొందిన కె. సబిత విడ్కోలు సమావేశం టిఎన్జీవోస్ ఐపిఎం యూనిట్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సి.శివలీల మాట్లాడుతూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేసిన ఉద్యోగులకు గుర్తింపు దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు



తమవంతు సమాజసేవలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. సబిత అంకిత భావం గల ఉద్యోగి అని కొనియాడారు. ఈ సమావేశంలో సబితను ఉద్యోగులు, సన్నిహితులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐపిఎం ఆడ్మినిస్ట్రేటివ్ అనిల్కుమార్, డాక్టర్ విజయశాంతి,



టీఎన్జీవోస్ ఐపిఎం కార్యదర్శి ప్రదీప్, ప్రశాంత్, శరత్, మౌనిక, పద్మ, రమేష్ బాబు, సాయిలు, సత్యనారాయణ రెడ్డి, హరిప్రియా, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
గురువారం జనవరి 1 2025

## వెల్కమ్,గుడ్ బై తో ఆకర్షణీయమైన ముగ్గులు




**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకట రెడ్డి,అనపర్తి):** నేడు (గురువారం) నూతన సంవత్సరం సందర్భంగా ఈ ఏడాది చివరి రోజైన డిసెంబర్ 31 న ఇళ్ళ ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ మహిళలు ముగ్గులు వేయడంతో రోడ్లు కళకళలాడుతున్నాయి. మహిళలు ఎంతో శ్రద్ధతో రకరకాల ముగ్గులు వేస్తూ బుధవారం సందడి సందడి చేశారు. ఏ రోడ్డు చూసిన, ఏ సంధి చూసిన ముగ్గులతో ఆకర్షణీయంగా కనిపించాయి.వెరైటీ ముగ్గులతో రంగులు రుద్ది వెల్కమ్, గుడ్ బై చెప్పడం, మహిళలు ఒకరి ముగ్గు కు మరొకరు సహాయం చేసుకోవడం విశేషం.

## వైసీపీ ప్రభుత్వ ఆయాములో అభివృద్ధి శూన్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/బిక్కవోలు):** గత వైసిపి ప్రభుత్వ హయాంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ల భవనాల నిర్మాణం తప్ప ఎక్కడా అభివృద్ధి చేయలేదని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బిక్కవోలు మండలం బలభద్రపురం లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మండలంలో నూతనంగా మంజూరైన 12 మంది వితంతు పెన్షన్లు లబ్ధిదారులకు ఎమ్మెల్యే నల్లమిల్లి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమం రెండింటిని మేళం ఇచ్చి ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందే పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మణ రెడ్డి దంపతులను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు




**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** సత్కారాలు ఉద్యోగికి ఒక మంచి అనుభూతి, సంతృప్తి కలిగిస్తాయని ఇది వారి పదవీ విరమణకు ఒక మంచి ముగింపు పలికినట్లు అవుతుందని అదేవిధంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని మనసారా కోరుకుంటున్నానని మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సిపి అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం అనపర్తి ఐ ఎల్ టి డి టెక్నీషియన్ కర్రి లక్ష్మణ రెడ్డి పదవి విరమణ సందర్భంగా జరిగిన సత్కార సభలో సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని లక్ష్మణ రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు.

## జిబిఆర్ కళాశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుక




**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** అనపర్తి గొలుగూరి బాపిరాజు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీల నిర్వహించి ముందస్తు నూతన సంవత్సర వేడుక ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీలో సుమారు 20 టీములు పాల్గొనగా ప్రధమ, ద్వితీయ, తృతీయ కన్సిలేషన్ బహుమతులు అందించడంతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి టీము కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, పిఆర్ఎల్ స్వామి, అధ్యాపకులు రామకృష్ణమూర్తి, హరి నారాయణ, లిఖిత,జ్యోతి, ప్రమీల, కృష్ణవేణి, జిఎస్ఎన్ మూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# యువ రాజకీయం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన అభ్యర్థుల పరిపాలన సజావుగా సాగేనా..???

- రాజకీయం అంటే అనుభవం లేని యువ నాయకులు కాంగ్రెస్ పరిపాలనలో సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందిన వారి పరిపాలన ఎలా ఉంటుంది...!!!?
- రాజకీయ చరిత్రను తిరగరాసే ప్రయత్నంలోనే యువ సర్పంచుల పరిపాలన సజావుగా సాగేనా...?

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 31**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని 23 గ్రామ పంచాయతీలు ఉండగా గత డిసెంబర్ నెలలోని పది గొడవ తేదీన జరిగినటువంటి స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో 90 శాతం యువత సర్పంచ్ అభ్యర్థిగా పలు పాటు నుండి నిలబడి గెలిచిన అభ్యర్థులు రాజకీయం అంటే తెలియని వారు సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందిన వైనం వెల్దుర్తి మండల గ్రామ పంచాయతీ సర్పంచులుగా గెల్పొందారు వారికి ఎటువంటి రాజకీయ అనుభవం లేకున్నా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడి గెలిచిన వారు గ్రామాలను ఎలాంటి అభివృద్ధి చేస్తారో అని ఓటు వేసిన ఓటర్లే ముక్కున వేసుకుంటున్నారు తాము తమ వద్దకు వచ్చి నన్ను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించమని పాత్రియ పడితేనే ఓటర్లు ఓటు వేశామని పలువురు హోటల్లు తెలియజేస్తున్నారు రాజకీయం అంటే తెలియని వారు సర్పంచ్ అభ్యర్థిగా నిలబడి గెలిచిన అభ్యర్థులు గ్రామాలను ఎలా అభివృద్ధి చేస్తారు అని ప్రశ్న ఓటర్లు ఓటు వేసిన తర్వాత వారికి వారే ప్రశ్నించుకుంటున్నారు 23 గ్రామ పంచాయతీలు వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఉండగా అందులో రాష్ట్ర ప్రభుత్వ ని వేడుతున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సరియైన సర్పంచులు గెలవక పోవడంతో గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన సర్పంచ్ అభ్యర్థులే గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులం మన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్



అభ్యర్థులను గెలిపించుకోలేకపోయామని వ్యా పోతున్నారు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో రెండు పర్యాలు బి ఆర్ ఎస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు ఎన్నో విధాలుగా తమ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకునే విధంగానే పరిపాలన సాగించాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత మూడవసారి తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో రెండు సంవత్సరాలు గడిచిన తరుణంలో తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలను నిర్వహించిన తరుణంలో కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థ ఎన్నికలు ఎదురు దెబ్బ తగిలిందని పలు ప్రతి పక్ష పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు ఇకనైనా రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలను త్వరలో నిర్వహిస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉనికి ఉండవచ్చునని లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీకి పట్టిన పూర్వ గతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవచ్చు అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇవ్వవలసిన రైతు బంధు ఇప్పటివరకు వేయలేని ప్రభుత్వానికి కూడా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వస్తి చెప్పే ప్రయత్నంలోనే తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఉన్నదని రాజకీయం రైతులతో చేయకండి రాజకీయం అంటే రైతాంగం కాదు రైతులకు ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చే ప్రభుత్వమే రైతులకు కావాలి అని రైతు లేనిదే రాజ్యం లేదని నినాదాన్ని మనసులో పెట్టుకొని రైతులకు ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చి ప్రయత్నంలోనే రాష్ట్రప్రభుత్వం ఉండాలని రైతులకు ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నెరవేర్చలేని ప్రభుత్వాన్ని తిరగరాసే అధికారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతుకు ఉన్నదని అది గుర్తు పెట్టుకొని రాజకీయ నాయకులు రాజకీయం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రెండవ సారి రైతు బంధు వేయడం జరిగిందని ప్రస్తుతం రైతుల కు మూడవసారి రైతుబంధు చేయవలసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఇప్పటివరకు రైతులకు రైతుల ఖాతాలో రైతు భరోసా వేయలేని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా పరిపాలిస్తారో అర్థం కాలేని పరిస్థితుల్లో తెలంగాణ రైతాంగం ఉన్నామని పలువురు రైతులు ఆరోపణలు చేస్తున్నారు గతంలో బి ఆర్ ఎస్ పరిపాలన్నీ బాగుండేదని రైతే రాజు అని నినాదాన్ని అడగదొక్కె విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన సాగుతుందని తెలంగాణ రాష్ట్ర రైతాంగం రైతులు ఆరోపణలు చేస్తున్నారు ఇకనైనా తెలంగాణ రాష్ట్ర రైతుల కోసం తెలంగాణ రైతు భరోసా ఎప్పుడు వేస్తారు అని ప్రశ్నలు చేయకుండా మున్సిపాలిటీ ఎన్నికలు ఆ తర్వాత జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలపైనేనా తమ జాస అని రైతుల బాధలు పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేస్తున్నామని ఇకనైనా తెలంగాణ రైతాంగం రైతులు ఎలాంటి ఇబ్బందులు తమ పొలాలను సాగు చేసుకోవడానికి రైతు భరోసా పెట్టుబడి రైతు ఖాతాలో పంపిస్తే రైతులం తమ పంటను పండించుకుంటామని తెలంగాణ రాష్ట్ర రైతులు తెలియజేస్తున్నారు

## టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి స్వగృహంలో కన్నుల పండువగా సత్యనారాయణ స్వామి కథ, అయ్యప్ప మహా పడి పూజ

-పూజలో పాల్గొన్న దంపతులు జయా-గుణ, జగ్గారెడ్డి-నిర్మల
-పెద్ద ఎత్తున పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు





**తెలుగు వెలుగు సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణంలోని రామ్ నగర్ రామ్ మందిర్ వద్ద ఉన్న టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి స్వగృహంలో సత్యనారాయణ కథ, అయ్యప్ప మహా పడి పూజ భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతీ ఏటా డిసెంబర్ 31న ఆనవాయితీగా ఈ పూజలను జగ్గారెడ్డి నిర్వహిస్తుంటారు. ప్రతీఏడు మాదిరిగానే ఈ సారి సైతం ఈ పూజలు కన్నుల పండుగగా జరిపించారు. బుధవారం ఉదయం10 గంటలకు సత్యనారాయణ స్వామి కథతో ప్రారంభమైన ఈ పూజ అనంతరం మధ్యాహ్నం అయ్యప్ప పూజ సాయంత్రం మొదలుకుని రాత్రి వరకు మహా పడి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈసారి ప్రత్యేకంగా మధ్యాహ్నం యోగిని పుష్పార్చన, రుద్రాభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ భజన బృందాలచే ఏర్పాటు చేసిన భజనలు భక్తులను అలరించాయి. ఈ పూజా కార్యక్రమాల్లో జగ్గారెడ్డి కుమార్తె , అల్లుడు జయా- గుణలతో పాటు కుమారుడు దత్తు, జగ్గారెడ్డి, నిర్మల పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ

– నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి

**తెలుగు వెలుగు, హైదరాబాద్, డిసెంబర్ 31:** సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ కోర్సులతో పాటు 150 కి పైగా సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కోర్సులకు ఇంటర్ పాస్, ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్ వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోందని అన్నారు.



దరఖాస్తుదారులు ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్ కోర్సులతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు.

కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్ లైన్ లో శిక్షణ అందించబడుతుంది. తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు ఉచితంగా కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలల వరకు ఉంటుంది. సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాల్డెజ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.in లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్: 9505800050 లో సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు.

## బనకచర్లపై అభ్యంరతాలు ఎందుకు? వృధా జలాలు వాడుకుంటే తప్పేంటి

– కెసిఆర్ విమర్శలల్లో అర్థం లేదు: గోరంట్ల

**తెలుగు వెలుగు రాజమహేంద్రవరం,డిసెంబర్31**

గోదావరిపై దిగువ రాష్ట్రంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకుంటే తప్పేంటని మాజీమంత్రి తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఇది వృధా జలాలలను వాడుకోవడం తప్ప మరోటి కాదన్నారు. అధికారంలో లేనప్పుడు చంద్రబాబుపై విమర్శలు చేయడం కేసీఆర్‌కు అలవాటన్నారు. ఆయన నాకంటే జూనియర్. కేసీఆర్ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల అవినీతిపై విచారణ జరుగుతోంది. తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలను కేసీఆర్, జగన్ పరిష్కారం కానివ్వలేదని అన్నారు. కలసి నడుద్దామని చెప్పిన వారే ఇప్పుడు కయ్యాలకు కాలుదువ్వుతున్నారని మండిపడ్డారు. వృధా జలాల విషయంలో ఎపికే హక్కులు ఉంటాయని అన్నారు. ఇదిలావుంటే ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. అవమానాలు ఎదురైనా కూటమి కొనసాగుతుందని బుచ్చయ్య చౌదరిఅన్నారు. ముందుచూపు గల సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అర్థం చేసుకున్నారని చెప్పారు. సినీ పరిశ్రమకు చెందిన వాళ్లతో ఆయన్ను రెచ్చగొట్టాలని వైకాపా చూస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదు. జగన్ నియంత. తెలుగు యూనివర్సిటీ సమస్యను ఇటీవల పరిష్కరించాం. వైకాపా నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ నోరు అదుపులో పెట్టుకోవాలని గతంలోనే చెప్పేవాడిని. నా మాట విననందుకు ఇప్పుడు వాళ్లు ఫలితం అనుభవిస్తున్నారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు.

# శ్రీరామ దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 31**
పవిత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా.. తెలంగాణ బజరంగ్ సేన అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో గౌలిగూడ లోని శ్రీరామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ఈ సందర్భంగా శ్రీరాముని దివ్య ఆశీస్సుల కోసం ప్రార్థించి, ప్రగాఢ భక్తి శ్రద్ధలతో పూజలు, అర్చనలు చేశారు. తెలంగాణ ప్రజలు, దేశ ప్రజలు శాంతి, సౌభాగ్యం, శ్రేయస్సు కోసం ఆయన ప్రార్థించారు. బలమైన ఆధ్యాత్మిక విశ్వాసాన్ని, భారతదేశ సాంస్కృతిక, మతపరమైన సంప్రదాయాల పట్ల ఆయనకున్న నిబద్ధతను ప్రతిబింబింపచేశారు. రాజు యాదవ్, కిరణ్, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 31**
కొత్త ఏడాది.. కొత్త ఆశలు... కొత్త కోరికలు.. కొత్త లక్ష్యాలు... కొత్త ఆశయాలు... కొత్త నిర్ణయాలు... కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలందరికీ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుభిక్షతను అందించాలని ఎంపీ ఆకాంక్షించారు. గత ఏడాది ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేయగలిగామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనిచేస్తానని చెప్పారు. ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సంతోషాలు, శుభఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ బిల్డర్ ఆరిఫ్ అహ్మద్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 31**
నూతన సంవత్సర సందర్భంగా.. ప్రజా ప్రతినిధులకు, పార్టీ నేతలకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ నూతన సంవత్సర – 2026 శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని జామ్ జామ్ కన్స్ట్రక్షన్ %ం% ఇంటీరియర్స్ ప్రత్యేక డిజైన్స్,స్మార్ట్ వర్క్ అధినేత, ప్రముఖ బిల్డర్ ఆరిఫ్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం ఎదురైన సవాళ్లను అధిగమించి, కొత్త సంవత్సరం శాంతి, సౌభాగ్యం, సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధితో నిండి ఉండాలని వారు ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో ఆనందం పెరగాలని, రైతులకు మంచి పంటలు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు విజయాలు లభించాలని, సమాజంలో సౌహార్దం, ఐక్యత పెరిగి రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి సాధించి, ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరాలని ప్రముఖ బిల్డర్ ఆరిఫ్ అహ్మద్ పేర్కొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్

- వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 31**
నూతన సంవత్సర సందర్భంగా.. ప్రజా ప్రతినిధులకు, పార్టీ నేతలకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ నూతన సంవత్సర – 2026 శు భాకాంక్షలు తెలియజేస్తున్నామని వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం ఎదురైన సవాళ్లను అధిగమించి, కొత్త సంవత్సరం శాంతి, సౌభాగ్యం, సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధితో నిండి ఉండాలని వారు ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో ఆనందం పెరగాలని, రైతులకు మంచి పంటలు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు విజయాలు, మహిళలకు భద్రత, వృద్ధులకు ఆదరణ లభించాలని వారు కోరారు. సమాజంలో సౌహార్దం, ఐక్యత పెరిగి రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి సాధించాలని మోహన్ గౌడ్ ఆకాంక్షించారు."ప్రతి ఇంట్లో సంతోషం, ప్రతి మనసులో ఆశ, ప్రతి చేతిలో పని ఉండేలా నూతన సంవత్సరం ప్రజలకు శుభఫలితాలు అందించాలి" అని పేర్కొన్నారు. ప్రజలందరూ కలిసి శాంతియుతంగా, సంతోషంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# క్రైస్తవ పాస్టర్లకి నూతన వస్త్రములు బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర






**తెలుగు వెలుగు వరంగల్, డిసెంబర్ 31**
వరంగల్ మండిబజార్ నిజాంపుర లోని సెంటెనరి ట్రినిటి బాప్టిస్ట్ చర్చిలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఐక్య వేదిక వారి ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సుమారు 300 మంది పాస్టర్స్%ం% పాస్టరమ్మ లకీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వారి తల్లిదండ్రులైన కీ,శే వద్దిరాజు నారాయణ వెంకటనరసమ్మ జ్ఞాపకార్థం క్రిస్మస్, రాబోయే నూతన సంవత్సరం సందర్భంగా నూతన వస్త్రములను కానుకగా అందివ్వడం జరిగింది వారి వ్యక్తిగత సహాయకులు వీణవెంక కిరణ్ కుమార్ చే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు పాస్టర్స్ మాట్లాడుతూ.. మా కుటుంబ పెద్దగా వద్దిరాజు రవిచంద్ర ప్రతి సంవత్సరం మాతోపాటు ఎంతోమంది బీద కుటుంబాలకి అండగా నిలిచి సహాయ సహకారాలు అందించడం చాలా గొప్ప విషయం వారి సేవలకు దాతృత హృదయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు, వరంగల్ క్రైస్తవ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రెవ" గంధం అరుణ్ జేమ్స్, చైర్మన్ సరిగొమ్ముల దీన్ దయాల్. వైస్ చైర్మన్ ఎమ్మెస్ రాజు పాస్టర్, ఎమ్మెస్ శామ్యూల్, స్థానిక సంఘ కాపరి డాక్టర్ బి వినయ్ కుమార్ స్థానిక పాస్టర్స్ అబ్రహం. వస్కూల వివేక్. జేమ్స్ ఎవరైజర్. రాజు. ప్రమోద్ కుమార్ తో పాటు స్థానిక నిజాంపూర్ చర్చ్ ప్రెసిడెంట్ పీకే విజయ్ కుమార్, జేజే విల్సన్, పెన్ను శ్రీనివాస్ మరియు రవిచంద్ర యువసేన సభ్యులు సిరిమల్ల కిరణ్, ఎండి షారుక్, నాగపురి రమేష్, నన్నవరపు సందీప్, ఏరుకొండ వినయ్, సమీర్, మహమ్మద్ సుభాన్ పాషా, మహమ్మద్ అజారుద్దీన్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాస్టర్స్ పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ

» నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 31**
సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ కోర్సులతో పాటు 150 కి పైగా సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కోర్సులకు ఇంటర్ పాస్, ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్ వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోందని అన్నారు.
దరఖాస్తుదారులు ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, బ్లాక్చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్, వెబ్ డిజైన్ కోర్సులతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు.
కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్ లైన్ లో శిక్షణ అందించబడుతుంది. తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు ఉచితంగా కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలల వరకు ఉంటుంది. సబ్జెక్ట్లో ఇన్ డెప్త్ నాలెడ్జ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఆసక్తి గల అభ్యర్థులు %ఱఱ.అఞఆశీఋశ్రీంఎఆశ్రీశ్రీఋఋఽవవఎ.ఆఆ% లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్: 9505800050 లో సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు.

# ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

- ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 31**
నిజాయితీ, నిబద్దతతో విధులను నిర్వర్తించాలని ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల అన్నారు. అప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. నారాయణగూడ లోని ఐపిఎంలో ల్యాబ్ అటెండెంట్గా 33 సంవత్సరాలు పనిచేసి పదవి విరమణ పొందిన కె. సబిత వీడ్కోలు సమావేశం టిఎన్జీవోస్ ఐపిఎం యూనిట్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సి.శివలీల మాట్లాడుతూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేసిన ఉద్యోగులకు గుర్తింపు దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు తమవంతు సమాజసేవలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. సబిత అంకిత భావం గల ఉద్యోగి అని కొనియాడారు. ఈ సమావేశంలో సబితను ఉద్యోగులు, సన్నిహితులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐపిఎం అడ్మినిస్ట్రేటివ్ అనిల్కుమార్, డాక్టర్ విజయశాంతి, టీఎన్జీవోస్ ఐపిఎం కార్యదర్శి ప్రదీప్, ప్రశాంత్, శరత్, మౌనిక, పద్మ, రమేష్ బాబు, సాయిలు, సత్యనారాయణ రెడ్డి, హరిప్రియా, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జనతా గెస్ట్ హౌస్ లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 31**
వరంగల్ లోని జనతా గెస్ట్ హౌస్ యజమాని హాఫీజ్ షాహిద్ దరూల్ ఉలూమ్ అధ్యక్షులు మదర్స ఫాతిమా నిస్వాన్ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ మండిబజార్లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ను నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ అనీసా బేగం (ఎంబిబిఎస్.డి.యన్.బి,యంఆర్సిఓజి,యూకె.)ఈ క్యాంప్ నాయకత్వం వహించారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని స్త్రీల అనేకమైన సమస్యలు సంతానం లేని వాళ్లకు చెకప్ మరియు అవగాహన కల్పించడం, రొటీన్ చెకప్ బీపీ,షుగర్ తదితర పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించారు.అలాగే మహిళల ఆరోగ్య సమస్యలు, స్త్రీల వ్యాధులపై అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.వరంగల్ ఎల్బీనగర్,మండిబజార్,చార్బౌలి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ ఆరోగ్య శిబిరానికి హాజరై సేవలు పొందారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహాయపడిన వాళ్లు అడ్వకేట్ నసీహా మేడం ఇంచార్జి,అడ్వకేట్ వాజిద్,మౌలానా సఫిఉల్ల ఖాన్, హాఫీజ్ ఉల్లా, యూనుస్, ఫరూఖ్.ఎలైట్ ఫ్యామిలీ క్లినిక్ ఇంచార్జి కృష్ణ సలేంద్ర .మౌనిక ల్యాబ్ టెక్నీషియన్ .తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 31**
తెలంగాణ రాష్ట్ర మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నూతన సంవత్సరం -2026 శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కొత్త సంవత్సరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో స్టేషన్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు నియోజకవర్గ ప్రజలందరి సహాయ సహకారాలు ఉండాలని కోరారు. గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మీ మీ గ్రామాల అభివృద్ధి విషయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

తెలుగు-వెలుగు

గురువారం జనవరి 1 2025

# ఘనంగా టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు గారి జన్మదిన వేడుకలు

కోరుట్ల నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 31



బుధవారం టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు జన్మదినం సందర్భంగా మెట్ పల్లి పట్టణం లో కాంగ్రెస్ కార్యాలయం లో ప్రత్యేకంగా తయారుచేసిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ,ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి సహకారంతో కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ చెక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డులు, పట్టణాలు ఇలా అన్ని ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని అన్నారు. నియోజవర్గంలో అపరిష్కృత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అన్ని రకాల సహకారం అందిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి ఆయనకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి తాము సైతం భాగస్వాములు అవుతుండడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ములచిన్నారెడ్డి,పాతధాంర జ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేశ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, మామిడి రాజశేఖర్,ఎండి జాఫర్, మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్,అయ్యప స్వాములు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

తెలుగు వెలుగు ప్రతినిది పి శ్రీనివాస్.



2026 నూతన ఆంగ్ల సంవత్సరం మరో ఒక రోజులో రానున్న నేపథ్యంలో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి. ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు అదే సమయంలో డిసెంబర్ 31 రాత్రి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లరి అనవసరమైన గొడవలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని కోరారు.

# ఫౌండేషన్ సేవలు మరింత విస్తరిస్తాం

**- సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్**

కోరుట్ల నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 31 మెట్ పల్లి :



పేదలకు సాయం చేయడానికి ఫౌండేషన్ సేవలను మరింత విస్తరిస్తామని మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన పుసులూరి నవ్య అను మహిళ సహకారంతో రోడ్డు పక్కన ఉండే అభాగ్యులకు చలికాలంలో రక్షణగా దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే మరికొన్ని నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. అలాగే మెట్ పల్లి పెద్దమ్మ దేవాలయం వద్ద ఉన్న గోశాలకు నెలకు సరిపడా పశుగ్రాసం అందించారు. ఈ సందర్భంగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఫౌండేషన్ తో పాటు కొంతమంది ఉదార స్వభావంతో అందిస్తున్న ఆర్థిక సహాయంతో శివ కార్యక్రామాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ సేవలను మరింత విస్తరించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సైనిక్ ఫౌండేషన్ సభ్యులు పోతుగంటి వినోద్, మిట్టపల్లి కార్తీక్, కోయల్కర్ హరీష్, కురుమ శెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో100% లక్ష్యానికి దూరమైన బెస్ట్ అవైలబుల్ విద్య... బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





పథకానికి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఎస్సీ కార్పొరేషన్ అధికారుల విముఖత

ధరాఖాస్తు పరిశీలినలో ఆలస్యం, సీట్ల కేటాయింపులో అనవసర జాప్యం, పర్యవేక్షణ లోపం బాధ్యత తీసుకునే అధికారుల లేమి వంటి కారణాల వల్ల అనేకమంది బెస్ట్ అవైలబుల్ పథక ప్రయోజనాన్ని కోల్పోయారు ఇది రాజ్యాంగబద్ధంగా కల్పించబడిన సమాన విద్య హక్కుకు విరుద్ధమని ఈ విద్యా సంవత్సరంలో నష్టపోయిన పిల్లల విషయంపై ఆన్లైన్ లో మెయిల్ ద్వారా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

సంబంధించిన మంత్రికి పిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, సంఘాల నాయకులు

పేద విద్యార్థులకు ప్రైవేట్ విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన బెస్ట్ అవైలబుల్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు ఎస్సీ వెల్ఫేర్ అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోవడంతో ఎస్సీ కులానికి చెందిన పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన పేద విద్యార్థులను ఎంపిక చేసిన ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించడం ఈ పథకం ఉద్దేశం. అయితే ఈ పథకం ద్వారా అర్హులైన వారికి ఆయా ప్రైవేట్ పాఠశాలలకు ఎంపిక చేసి పాఠశాలకు పంపవల్సి ఉంటుంది. అయితే 2025/ 26 సంవత్సరానికి సంబంధించి సీట్లు భర్తీ కాకుండా అలాగే మిగిలిపోవడంతో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను ఎంపిక చేసి ప్రొసీడింగ్ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే సైతం లెటర్ ఇవ్వగా అవన్నీ ఖాతరు చేయకుండా దరఖాస్తు పరిశీలనలో నిర్లక్ష్యం, సీట్ల కేటాయింపులో జాప్యం చేస్తూ బాధ్యత తీసుకోవలసిన అధికారులే సంబంధం లేనట్టు వ్యవహరించి అర్హులైన విద్యార్థులకు ప్రస్తుత సంవత్సరం చదువుకు దూరం చేసినందుకు ఎస్సీ వెల్ఫర్ జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధించిన బెస్ట్ అవైలబుల్(%దూూ%) పథకం అమలులో జరిగిన వైఫల్యం పై తక్షణమే స్వతంత్ర విచారణ జరిపి దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని భవిష్యత్తులో ఇలాంటి వైఫల్యాలు పునరావృతం కాకుండా స్పష్టమైన గడువులు, బాధితులు నిర్ణయించాలని సంబంధించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కీ బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పిర్యాదు చేయడం జరిగింది.

# ఎంపి మిథున్ రెడ్డీ మూడు జిల్లాలకు ప్రాతినిధ్యం- అరుదైన రికార్డు

తెలుగు వెలుగు న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-



మూడు జిల్లాలకు రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి ప్రాతినిధ్యం వహించనున్నారు.

రాజంపేట పార్లమెంటు స్థానం మూడు జిల్లాలకు విస్తరించే దిశగా కూటమి ప్రభుత్వం అన్నమయ్య జిల్లాను విడగొట్టింది.నూతన సంవత్సరం, 2026 నుంచి రాజంపేట లోకసభ లోని శాసనసభ స్థానాలు అయినా మదనపల్లి, పుంగనూరు, తంబళ్లపల్లి, పీలేరు, రాయచోటి నియోజకవర్గాలు అన్నమయ్య గా మరోవైపు రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లా లోకి, ఇంకో వైపు రాజంపేట నియోజకవర్గం ను వైయస్సార్ కడప జిల్లాలోకి చేరనున్నాయి.దీంతో మూడు జిల్లాకు రాజంపేట పార్లమెంటు చేరనుంది. కాబట్టి ఎంపీ మిథున్ రెడ్డి మూడు జిల్లాలకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

# ఏసిపి కార్యాలయం ఏర్పాటు చేయడం హర్షనీయం

**మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు**

తెలుగు వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్




ఆమనగల్లు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఆమనగల్లు మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవిల కృషితో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు అన్నారు. నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు మండల కేంద్రంలో ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో అతి త్వరలో సబ్ రిజిస్టర్, ఎస్టివో, అన్ని డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. డివిజన్ కార్యాలయం ఏర్పాటుతో ఈ ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో తోట శ్రీను, మాజీ కోఆప్షన్ మెంబర్ ఖాదర్ ఖాద్రి, కృష్ణ నాయక్, పూసల సత్యం, మల్లేష్ నాయక్, చెన్నారెడ్డి, మైసయ్య, కుమార్ గౌడ్, శ్రీను నాయక్, ఖాదర్, హలీం, నాజర్, రఫీ, వాటర్ బాబా, మహేష్, పాతకోట రాజు, గౌస్, ఎంగలి ప్రసాద్, జైపాల్ తదితరులు పాల్గోన్నారు

# నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి రాజీనామా

**వొడ్నాల యజ్ఞేశ్ రాజీనామాను ఆమోదించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి**

చొప్పదండి(తెలుగు వెలుగు న్యూస్):



TELANGANA PRADESH YOUTH CONGRESS
OFFICE 31, GANDHI BHAVAN NAMPALLY HYDERABAD 001

PEDDELLY TEJASWINI PRAKASH
Incharge of Karim nagar District,
State general Secretary, youth Congress
Telangana

Date:31.12.2025

PRESS NOTE
Acceptance of Resignation Letter

To,
Vodnala Yagnesh
Choppadandi Assembly
Youth Congress President

Dear Vodnala Yagnesh,

This is to Acknowledge and Accept your Resignation as Assembly Youth Congress President, Effective immediately with the Approval of State President Jakkidi Shiva Charan Reddy Garu

We Appreciate your contributions and wish you the best in your future endeavors.

PEDDELLY TEJASWINI PRAKASH
Incharge of Karim nagar District,
State general Secretary, youth Congress
Telangana

తన వ్యక్తిగత కారణాలతో చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి వొడ్నాల యజ్ఞేశ్ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి కి పంపించారు. రాష్ట్ర అధ్యక్షుని ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ వెంటనే రాజీనామాను ఆమోదించారు. ఈ సందర్భంగా కరీంనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని, త్వరలోనే నూతన అధ్యక్షుడి ఎంపిక చేస్తామని తెలిపారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో, బోయినపల్లి మండల అధ్యక్షులు అనిల్, రామడుగు మండల అధ్యక్షుడు పరుశురాం గౌడ్, చొప్పదండి మండల అధ్యక్షుడు అఖిల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గోల్కొండ రాజు, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ యాదవ్ మరియు దిలీప్ పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి**

తెలుగు వెలుగు న్యూస్ : డిసెంబర్ 31 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ చాంబర్ ఆవరణలో బుధవారం రోజు తెలుగు వెలుగు న్యూస్ దిన పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికలు ప్రజల కోణంలో వార్తలు రాయాలన్నారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తేవాలన్నారు. నాలుగు దిక్కుల సమాచారం ఎక్కడ ఏం జరిగిన పత్రికల ద్వారానే వెలుగులోకి వస్తుందని పత్రికలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా, ప్రజల సమస్యలు తెలుసుకొని, ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లే లాగా వార్త కథనాలను రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో జన సముద్రం న్యూస్ దిన పత్రిక పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ బొబ్బిలి సత్యనారాయణ , బొల్లబత్తుల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు

చొప్పదండి(తెలుగు వెలుగు న్యూస్):



మండలంలోని ఆర్నకొండ గ్రామంలోని, అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, బుధవారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి లఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలతో, పలువురుని ఆకట్టుకున్నారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భరత్ లో ఘనంగా ప్రారంభమైన సైన్స్ ఎక్స్పో..

తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..



భరత్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ పట్టణ సీఐ రమేష్ ప్రైవేట్ విద్యా సంస్థ అధ్యక్షులు బి సూర్యనారాయణ...

# వార్డు సభ్యులకు సగర సంఘం నాయకుల సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక డిసెంబర్ 31**
ఇటీవల జరిగిన గ్రామం పంచాతీ ఎన్నికల్లో వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో వార్డు సభ్యులుగా గెలిచిన పలువురిని కరీంనగర్ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో కుర్మిండ్ల మల్లయ్య సగర, కొత్తపల్లిలో గుంటి తిరుపతి, వల్భాపూర్ గ్రామంలో నలుబాల రాజేష్ వార్డు సభ్యులుగా గెలుపొందారు. కాగా వీణవంకలో వారికి శాలువా కప్పి, పూలమొక్క అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నలుబాల భిక్షపతి సగర, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, వీణవంక మండల అధ్యక్షుడు గుంటి అశోక్ సగర, శ్రీరాములపేట, కొత్తపల్లి గ్రామ శాఖల అధ్యక్షులు దేవునూరి రాజేందర్ సగర, గుంటి రాజయ్య సగర, నాయకులు బొడిపెల్లి తిరుపతి సగర, నలుబాల మధు సగర తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కుల్చవేతలపై మున్సిపల్ కమీషనర్ పై చర్యలు తీసుకోండి

**– జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినమాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 31:**
గత రెండు సంవత్సరాలగా రామగుండం నియోజకవర్గంలో చట్టాన్ని తుంగలో తోక్కుతూ ఇష్టానుసారంగా దుకణాల కుల్చివేతలు జరిగుతున్నయని అక్రమ కుల్చవేతలపై రామగుండం మున్సిపల్ కమీషనర్ అరుణశ్రీపై చర్యలు తీసుకోవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ కమీషనర్ పై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అక్రమ కుల్చవేతలు చేపడుతున్నరని కుల్చవేతలు ఎందుకు చేస్తున్నారో ఎంత చేస్తున్నరో చెప్పకుండా మున్సిపల్ కార్పోరేషన్ ఇష్టం వచ్చినట్లు కుల్చేస్తున్నరన్నారు. ఈ ప్రాంతంలో 43 మైసమ్మ గుళ్లను కుల్చివేసారని ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. చిరు వ్యాపారుల దుకాణాలకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా వారి జీవితాలను రోడ్డుపై పడవేసారని అన్నారు. అక్రమ కుల్చివేతలు చేపడుతున్న కమీషనర్ అరుణశ్రీపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, నీరటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రేరణాత్మకమైన అవగాహన సదస్సు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 31:**






శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి మంగళాశాసనములతో, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి దివ్య అనుగ్రహములతో, ఎన్.సి.ఆర్.టి, రాష్ట్రస్థాయి నిపుణుల ఆధ్వర్యంలో గోదావరిఖని కృష్ణవేణి పాఠశాల మార్కండేయకాలనీలో 8వ, 9వ,10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ పి.మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనగా, ముఖ్య అతిథిగా డాక్టర్ యాదగిరి శేఖరరావు అధ్యక్షత వహించనుండగా, రాష్ట్ర ప్రజ్ఞా వికాస్ గౌరవ అధ్యక్షులుగా పాల్గొని విద్యార్థుల్లో చదువుపై ఆత్మవిశ్వాసం పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించడం లక్ష్య సాధన దిశగా సరైన మార్గదర్శక సూత్రాలు వివరించారు. చివరిసారిగా కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోనందుకు నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

# కరీంనగర్ కొత్తపల్లి హవేలీలో గొర్రెలు-మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 31**
కరీంనగర్ జిల్లా కొత్తపల్లి హవేలీ గ్రామంలో గొర్రెలు, మేకల ఆరోగ్య పరిరక్షణ దిశగా కీలకమైన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల పెంపకమే జీవనాధారంగా ఉన్న కాపరులకు ఈ కార్యక్రమం ఆశాజనకంగా మారింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పశు సంవర్ధక శాఖ డాక్టర్ రామకృష్ణ గారు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల వల్ల గొర్రెలు, మేకలు తీవ్రంగా క్షీణించి ఎదుగుదల తగ్గిపోతుందని, తద్వారా కాపరులకు నష్టాలు వస్తాయని అన్నారు. అందువల్ల ప్రభుత్వంచే అందిస్తున్న నట్టల నివారణ మందులు, ఇంజెక్షన్లు, టీకాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వి ఎల్ వో శ్రీనివాస్ రెడ్డి గారు, సిబ్బంది పరశురాం, కవిత గార్లు పాల్గొని మందుల పంపిణీని పర్యవేక్షించారు. అలాగే కొత్తపల్లి గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ నూతనంగా ఎన్నికైన ప్రమోటర్ కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమ గారి అధ్యక్షతన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ ఇంజెక్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది.



ఈ సందర్భంగా చిగుర్ల శ్రీనివాస్ కురుమ గారు మాట్లాడుతూ గొర్రెల కాపరులు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు మాత్రమే కాకుండా బ్లూటంగ్, కాలు కుంకుడు వంటి వ్యాధులకు సంబంధించిన ప్రభుత్వ టీకాలను సమయానికి వేయించుకోవాలని కోరారు. అలా చేస్తే గొర్రెల ఎదుగుదల వేగంగా జరుగుతుందని, మరణాల శాతం తగ్గి కాపరులకు మంచి లాభాలు వస్తాయని వివరించారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్ ఎల్ ఎం పథకాన్ని ప్రతి గొర్రెల పెంపకందారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేటి పరిస్థితుల్లో గొర్రెలను మేపడానికి గుట్టలు, కనుమలు కనుమరుగవుతున్నాయని, చేన్లు%-%చెలుకలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల కట్టలపై తుమ్మలు లేకపోవడం, పాడి పశువులకు గడ్డి కొరత ఏర్పడటం వల్ల సంప్రదాయ గొర్రెల పెంపకం కష్టతరంగా మారిందని అన్నారు.

ఈ పరిస్థితుల్లో ఫామ్ పద్ధతిలో గొర్రెలు, మేకల పెంపకం చేపట్టడం ఎంతో అవసరమని తెలిపారు.



ఫామ్ విధానంలో పెంపకం చేస్తే గొర్రెలకు సమయానికి మేత, నీరు, వైద్య సదుపాయాలు అందుతాయని, తద్వారా కాపరులకు ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ఈ విధానాన్ని అవలంబించడం వల్ల గొర్రెల ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా గొర్రెల పెంపకదారుల జీవన ప్రమాణాలు కూడా మెరుగవుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని కేంచ రాజమల్లు మందలో ప్రారంభించగా, గొర్రెల కాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఉపాధ్యక్షులు మేకల పోచమల్లు, ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్, కోశాధికారి గుంటి రాజమల్లు, డైరెక్టర్లు పెద్ది విక్రం, కేంచ మల్లేశం, ఓగ్గరి జగన్ తో పాటు పలువురు గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల పెంపకానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని, ప్రభుత్వ పథకాలు కాపరుల దాకా చేరుతున్నాయనే నమ్మకం కలిగిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# చిట్యాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాణరక్షణ అవగాహన కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి చిట్యాల డిసెంబర్ 31**
చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యవసర సమయంలో మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రాణరక్షణ విధానాలపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అకస్మాత్తుగా గుండె ఆగిన సందర్భాల్లో మనిషి ప్రాణాలను కాపాడే కీలక చర్యలపై ఆసుపత్రి సిబ్బందికి సమగ్రంగా శిక్షణ అందించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సివిల్ సర్జన్లు డాక్టర్ పొనగంటి మనోజ్ కుమార్ , డాక్టర్ అఖిల అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. గుండె ఒక్కసారిగా పని చేయడం ఆగిన సందర్భాల్లో ఒక్కో నిమిషం ఎంత విలువైనదో, సమయానికి సరైన చర్యలు తీసుకుంటే ప్రాణాలు ఎలా నిలబెట్టవచ్చో స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఛాతీపై ఒత్తిడి ఇవ్వడం, శ్వాస అందించే విధానం, చేయాల్సిన జాగ్రత్తలు,



పాటించాల్సిన భద్రతా నియమాలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. భయాందోళనకు లోనుకాకుండా ధైర్యంగా స్పందించడం, బాధితుని స్థితిని త్వరగా గుర్తించడం ఎంత ముఖ్యమో వివరించారు. సరైన క్రమంలో చర్యలు తీసుకుంటే ప్రాణరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.

ఈ శిక్షణలో నర్సులు, పారావైద్య సిబ్బంది, ఇతర ఆసుపత్రి సిబ్బంది చురుగ్గా పాల్గొని తమకు కలిగిన సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి



అవగాహన కార్యక్రమాలు ఆసుపత్రి సేవల నాణ్యతను మరింత పెంచుతాయని, అత్యవసర సందర్భాల్లో సిబ్బంది ఆత్మవిశ్వాసంతో వ్యవహరించేలా చేస్తాయని వైద్యులు పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి ప్రాణరక్షణ శిక్షణలు నిరంతరం నిర్వహిస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా తక్షణమే నాణ్యమైన వైద్య సహాయం అందుతుందని, ప్రజల ప్రాణాలను కాపాడడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని కార్యక్రమ నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

# నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు..

**– మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు**
**– ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 31:**
నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పరిధి ప్రజలకు సూచనలు, హెచ్చరికలు చేస్తూ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. గోదావరిఖనిలో డి.జె.లు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదన్నారు. మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తూ వాహనములు నడుపరాదు, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. ప్రమాదాలు



సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి అన్నారు. డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగుతూ గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు, గొడవలకు, బెదిరింపులకు పాల్పడరాదని, హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు. డిసెంబర్ 31వ తేదీన పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో పెట్రోలింగ్, విసబుల్ పోలిసింగ్, వాహనాల తనిఖీ లు, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా ఉంటుందన్నారు. మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం, ద్విచక్ర వాహనాలకు సైలేన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హోరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని, తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా గోదావరిఖని సీఐ హెచ్చరించారు.

# బాడీ కెమెరాతో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన ఎస్సై

**– వాహనదారులకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు**
**–తాగి రోడ్లపైకి వచ్చిన వారిపై కోరడా జలుపించిన ట్రాఫిక్ పోలీసులు**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు ఆధ్వర్యంలో డిసెంబర్ 31 బుధవారం ఉదయం నుండే ప్రధాన కూడళ్ళలో విస్తృతంగా వాహనదారులకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. తాగి రోడ్లపైకి వచ్చిన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశానుసారం బాడీ కెమెరాతో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరిగిందని, తాగిన మత్తులో వాహనదారులు ఇష్టం



వచ్చినట్లు మాట్లాడతారని అవన్నీ బాడీ కెమెరాలో రికార్డు అవ్వడం జరుగుతుందని, న్యాయపరంగా వారు తప్పించుకోవడానికి వీలుండదని అన్నారు. తాగి పట్టుబడిన వారిని కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు.

# జమ్మికుంటలో విజ్ఞాన విప్లవం - విద్యోదయ విద్యాసంస్థల సైన్స్ ఫెయిర్‌తో మార్మోగిన హాస్టల్ క్యాంపస్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 31**
జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థల హాస్టల్ క్యాంపస్‌లో నిర్వహించిన స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సీ) సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్ కార్యక్రమం విద్యా రంగంలో ఒక మైలురాయిగా నిలిచింది. చిన్న వయసులోనే పెద్ద ఆలోచనలు, సృజనాత్మకత, శాస్త్రీయ దృష్టితో ముందుకు సాగుతున్న విద్యార్థుల ప్రతిభకు ఈ కార్యక్రమం అద్దం పట్టింది. క్యాంపస్ మొత్తం విజ్ఞానోత్సవ వాతావరణంతో కళకళలాడింది.

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి జమ్మికుంట సి.ఐ.ఎస్. రామకృష్ణ గౌడ్, ఎం.ఇ.ఓ. ఎం. హేమలత, జమ్మికుంట మునిసిపల్ కమిషనర్ ఎండీ. అయాజ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించిన అతిథులు, వారి ఆలోచనలను ప్రశంసలతో ముంచెత్తారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన రక్తగ్రూప్ గుర్తింపు నమూనా, భారీ యంత్రాల పనితీరును చూపే నమూనా, నీటి శుద్ధి విధాన ప్రాజెక్ట్, సౌరశక్తితో నడిచే వాహనం, భూకంప సూచిక, నీటి చక్ర వ్యవస్థ వంటి అనేక వినూత్న ఆవిష్కరణలు అందరి మన్ననలను పొందాయి. శాస్త్రాన్ని పుస్తకాల్లోనే కాకుండా ప్రయోగాల ద్వారా ప్రజలకు చేరువ చేయడమే



లక్ష్యంగా విద్యార్థులు చేసిన ప్రయత్నం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు, విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర సాంకేతిక విజ్ఞానంపై ఆసక్తి పెంచుకోవడం భవిష్యత్ భారతదేశానికి శుభ సూచిక అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించి, రేపటి శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు,



ఆవిష్కర్తలను తయారు చేస్తాయని పేర్కొన్నారు. విద్యోదయ విద్యాసంస్థలు ఈ విధంగా నూతన ఆలోచనలకు వేదికగా నిలవడం గర్వకారణమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యేభూషి జ్యోతి, పాఠశాల కరస్పాండెంట్ యేభూషి ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ యేభూషి మహాలక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రతిభను చూసి గర్వంగా భావించారు.

మొత్తంగా, జమ్మికుంటలో జరిగిన ఈ సైన్స్ ఫెయిర్ విద్యార్థుల మేధస్సుకు మహోత్సవంగా, శాస్త్ర విజ్ఞానానికి పండుగగా నిలిచి, విద్యా రంగంలో విద్యోదయ విద్యాసంస్థల ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పింది.

# రాజన్నను దర్శించుకున్న ఐఆర్ఎస్ అధికారి వంశీ కృష్ణ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని బుధవారం గుజరాత్ (వడోదర) ఇండియన్ రెవిన్యూ సర్వీస్ అధికారి వంశీ కృష్ణ రెడ్డి దర్శించుకొని , కోడెమొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనం గావించి, స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశి గోవంశ రక్షణ సమితి ప్రాంత సంపర్క్ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, వేములవాడ మండల సంపర్క్ రేగూరి లక్ష్మణ్, కావళ్ల మహేష్ ఉన్నారు.

# జిల్లా కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ప్రభుత్వ విప్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ కుడి చేతు ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బుధవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



# రాజగృహాలో నూతన సంవత్సర ఉత్సవాలు - బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన

- పుట్ట మధూకర్ నేతృత్వంలో ఉత్సాహభరిత సంబరాలు
- కేక్ కటింగ్‌తో శుభారంభం -
కార్యకర్తల్లో నూతన ఉత్సాహం

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 31**
పాత సంవత్సరానికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ, ఆశలు–ఆకాంక్షలు–అభివృద్ధి సంకల్పాలతో నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికిన వేళ మంథని పట్టణంలోని రాజగృహా ప్రాంగణం బీఆర్ఎస్ శ్రేణుల ఉత్సాహంతో ఉరకలెత్తింది. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకలు నియోజకవర్గ రాజకీయాల్లో మరోసారి బలమైన సందేశాన్ని ఇచ్చాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పార్టీ శ్రేణుల నడుమ నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి వేడుకలకు శుభారంభం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన రాకతో రాజగృహా ప్రాంగణం నినాదాలతో మార్మోగి, కార్యకర్తల్లో కొత్త



ఉత్సాహం వెల్లివిరిసింది.

ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మంథని నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని, ప్రజల పక్షాన నిలబడే పార్టీగా బీఆర్ఎస్ ఎప్పటికీ ముందుంటుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అభివృద్ధే అజెండాగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని, రానున్న రోజుల్లో మరింత బలంగా ప్రజల మధ్య ఉంటామని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కార్యకర్తలు



ప్రజలతో నిరంతరం అనుసంధానమై పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ వేడుకల్లో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటూ, నూతన సంవత్సరంలో పార్టీకి, ప్రజలకు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మొత్తంగా రాజగృహాలో జరిగిన నూతన సంవత్సర వేడుకలు బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, మంథని రాజకీయ వేదికపై పార్టీ బలాన్ని మరోసారి స్పష్టంగా చాటిన కార్యక్రమంగా నిలిచాయి.

# హన్మాజీపేట శివారులో చిరుత సంచారం

- భయాందోళనలో గ్రామస్తులు.. రంగంలోకి ఫారెస్ట్ అధికారులు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ రూరల్ మండల పరిధిలోని హన్మాజీపేట గ్రామ శివారులో బుధవారం ఉదయం చిరుత పులి సంచారం స్థానికంగా ప్రజలను రైతులను తీవ్ర భయాందోళనలు కలిగిస్తోంది. గ్రామ శివారులో చిరుత సంచరిస్తుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహించి, లభ్యమైన పాదముద్రలను



పరిశీలించారు.అవి చిరుత పులి అడుగులేనని అధికారులు అధికారికంగా ధృవీకరించారు. గత కొన్ని రోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి, మరిమడ్ల, వట్టిమల్ల గ్రామాల్లో తిరిగిన చిరుత, ఇప్పుడు హన్మాజీపేట పరిసరాల్లోకి రావడంతో ప్రజలు వణికిపోతున్నారు. పొలాలకు వెళ్లే రైతులు, పశువుల కాపరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు రావద్దని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు.

# జమ్మికుంటలో మానవత్వానికి నిదర్శనం - శోకసంతప్త కుటుంబానికి ఆర్థిక భరోసా

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 31**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ పదెనిమిదవ వార్డుకు చెందిన కందుల వెంకటేష్, తండ్రి రామస్వామి గారు, వయస్సు నలభై రెండు సంవత్సరాలు, ఇటీవల తేదీ ఇరవై ఒకటి డిసెంబర్ రెండు వేల ఇరవై ఐదు ఆదివారం రోజున అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబానికి ప్రధాన ఆధారమైన వెంకటేష్ అకాల మరణంతో భార్య, పిల్లలు, తల్లిదండ్రులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఈ ఘటనతో కొత్తపల్లి గ్రామంలో శోకసంద్రం అలుముకుంది.

ఈ విషాదకర పరిస్థితిని తెలుసుకున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీ భక్తాంజనేయ స్వామి టీ మరియు టిఫిన్ సెంటర్ అసోసియేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించారు. శోకసంతప్త కుటుంబానికి తమ వంతు సహాయంగా పది వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేసి గొప్ప మనసును చాటుకున్నారు. బాధిత కుటుంబానికి ఈ సహాయం కొంతైనా ఊరట కలిగిస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



ఇట్టి కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి టీ మరియు టిఫిన్ సెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు కూరపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ, అనుకోని ప్రమాదాలు ఏ కుటుంబానికైనా ఎదురవుతాయని, ఇలాంటి కష్టకాలంలో సమాజం మొత్తం ఒక్కటిగా నిలబడి బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కందుల వెంకటేష్ మరణం ఎంతో బాధాకరమని, వారి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అసోసియేషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్, మొగిలి, సదానందం, రాజమల్లు, రమేష్, వెంకన్న, రమేష్, రవి తదితరులు పాల్గొని మృతునికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పుతూ ఇలాంటి దుఃఖ సమయంలో గ్రామం మొత్తం మీతోనే ఉందని భరోసా కల్పించారు.

గ్రామస్తులు మాట్లాడుతూ, ఇలాంటి మానవతా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, అవసర సమయంలో పరస్పరం సహకరించుకునే భావనను బలపరుస్తాయని పేర్కొన్నారు. అకాల మరణంతో కుదేలైన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న శ్రీ భక్తాంజనేయ స్వామి టీ మరియు టిఫిన్ సెంటర్ అసోసియేషన్ సభ్యుల సేవాభావాన్ని గ్రామ ప్రజలు హర్షాతిరేకాలతో ప్రశంసించారు.

ఈ కార్యక్రమం ద్వారా మానవత్వం ఇంకా బ్రతికే ఉందని, కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడమే నిజమైన సేవ అని మరోసారి రుజువైంది.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తాజా, మాజీ ఎమ్మెల్యేలు

**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి**
నూతన సంవత్సర సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆయా నియోజకవర్గ





ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.కొత్త సంవత్సరం సంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ శుభప్రదంగా, విజయవంతంగా ఉండాలని ఆయన ఆకాంక్షిస్తూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# 24 గంటల పూలాభిషేకం

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 31:**
అయ్యప్ప స్వామికి 24 గంటల పూలాభిషేకం చేపట్టినట్లు దేవాలయ సీనియర్ గురుస్వామి అనుముల భద్రయ్య పేర్కొన్నారు. గోదావరిఖని గౌతమి నగర్ లోని అయ్యప్ప దేవాలయంలో స్వామివారికి ఉదయం 10:30 గంటల నుంచి మరుసటి రోజు 10:30 గంటల వరకు పూలాభిషేకం చేపట్టారు. 2025 సంవత్సరానికి స్వస్తి పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బుధవారం ఉదయం నుంచి మొదలు గురువారం ఉదయం వరకు 24 గంటల సమయం వరకు



అయ్యప్ప శరణు ఘోష స్మరించుకుంటూ పూలాభిషేకం చేపట్టారు. అయ్యప్ప స్వామి భక్తులు స్మరించుకుంటూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనగామలో రోడ్డు ప్రమాదం విజయవాడకు చెందిన వ్యక్తి మృతి

జనగామ– సూర్యాపేట జాతీయ రహదారిపై లింగాల గణపురం మండలం వడిచర్ల సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని విజయవాడకు చెందిన సయ్యపురాజు, రాంప్రసాద్, లవ కుమార్, శరత్ కుమార్ రామగుండంలో జరిగిన ఈవెంట్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. వడిచెర్ల సమీపంలో జనగామ వైపు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపారు. ఈ క్రమంలో నిద్రమత్తులో ఉన్న కారు డ్రైవర్ డీసీఎంను గమనించకుండా ఎదురుగా వెళ్లి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో కారులో ఉన్న విజయవాడ చెందిన సయ్యపురాజు విష్ణువర్ధన్ అలియాస్ బబ్లు(32) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా జనగామ హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని జనగామ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నిస్సహాయ వృద్ధులకు ఆర్థిక సహాయం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 31:**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రాంతానికి చెందిన నిస్సహాయ కుటుంబమైన గాండ్ల రాజం -మల్లమ్మ దంపతులకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. సురభి శ్రీధర్ చేతుల మీదుగా అందించారు. అనంతరం సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. సంస్థ కార్పొరేషన్ 56డివిజన్ ఆర్గనైజర్ గడవేన సదానందం సతీమణి గడవేన సునిత జన్మదినం పురస్కరించుకొని కమాన్ పూర్ ప్రాంతానికి చెందిన గాండ్ల రాజం- మల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ తమపెళ్లిరోజు పుట్టినరోజుల సందర్భంగా నిస్సహాయులకు, నిర్భాగ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం నూతనంగా కమాన్ పూర్ సర్పంచ్ గా ఎన్నికైన రంగు సత్యనారాయణ గౌడ్ కు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ ఆర్గనైజర్ గడవేన సదానందం-సునీత పెద్దపల్లి జిల్లా సంస్థ మహిళా విభాగం అధ్యక్షురాలు భూపెల్లి జ్యోతి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కమాన్ పూర్ గౌరవ అధ్యక్షులు భూపెల్లి. మల్లేష్, ఆది వరహాస్వామి ఆలయ మాజీ డైరెక్టర్ బొజ్జ నరసింహ చారి. మెడిటేషన్ నిర్వాహకులు తాళ్ళ శంకర్, తో పాటు జక్కుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజగృహాలో న్యూ ఇయర్ వేడుకలు...

**- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 31**
పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ మంథని పట్టణంలోనిరాజగృహాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ న్యూ ఇయర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త ఏడాదిలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. అనంతరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్

**-నేటి నుండి అమలు జనవరి 31 వరకు కొనసాగింపు**
**-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు అంటే జనవరి 1వ తేది నుండి 31 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# జోగిపేట నారాయణి షాపింగ్ మాల్ లో లక్కీ డ్రా



-జోగిపేటకు చెందిన దంపతులకు దక్కిన కారు





**తెలుగు వెలుగు , అందోలు (డిసెంబర్ 31,2025)**
జోగిపేట పట్టణంలో దసరా పండుగను పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ పక్కనగల సురేందర్ గౌడ్ బిల్డింగ్ ఆవరణలో నారాయణఖేడ్ పట్టణానికి చెందిన అన్నదమ్ములు నారాయణ షాపింగ్ మాల్ ను అక్టోబర్ 22వ తేదీన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారు. పండగల సీజన్ సమయంలో ఈ దుకాణంలో కొనుగోలు చేసిన కస్టమర్ల కోసం నారాయణ షాపింగ్ మాల్ యాజమాన్యం రెనాల్ట్ క్విడ్ కారును బహుమతిగా పెట్టారు. షాపింగ్ మాల్ లో ప్రారంభోత్సవం నుండి డిసెంబర్ 30వ తేదీ వరకు కొనుగోలు చేసిన కస్టమర్ల నుండి కొనుగోలు కూపన్లను వారు ఏర్పాటు చేసిన బాక్సులో.వేయించారు. బుధవారం 31వ తేదీ డిసెంబర్ 2025న మధ్యాహ్నం 1:30 గంటలకు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాన్సర్ సుష్మ భూపతి, ఇన్స్టాగ్రామ్, యూట్యూబర్ జగదీశ్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నారాయణి షాపింగ్ మాల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్ లో నుండి ఒక చీటీ తీశారు. జోగిపేట పట్టణానికి చెందిన గంజి పల్లవి శివకుమార్ లకు ఈ లక్కీ డ్రాలో కారు వారికి సొంతమైంది. ఎంతోమంది నాకొస్తుందని అనుకున్నా, కానీ అదృష్టం ఎవరికో ఒకరికి తలుపు తట్టుతుందనడానికి ఇదే నిదర్శనం అని చెప్పవచ్చు. లక్కీ డ్రా లో కారు గెలిచారన్న సమాచారాన్ని నారాయణి యాజమాన్యం. విజేతలకు సమాచారం అందజేశారు.వెంటనే షాపింగ్ మాల్ వద్దకు వారు చేరుకున్నారు. అక్కడికి వచ్చిన ముఖ్య అతిథులు మరియు యాజమాన్యం వారిని సన్మానించి లక్కీ డ్రా లో గెలుపొందిన కారును వారికి బహుమతిగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో నారాయణి షాపింగ్ మాల్ యాజమాన్యం మాజీ కౌన్సిలర్ సురెందర్ గౌడ్, గుర్రం క్రిష్ణ, చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష్మణ రావు భౌతిక కాయానికి నివాళు లర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**-లక్ష్మణ రావు మరణం జర్నలిజానికి తీరని లోటు**

**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్ 31:**
అనారోగ్యంతో మరణించిన సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణ రావు భౌతిక కాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు నివాళులర్పించారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య బుధవారం మధ్యాహ్నం గోపన్నపల్లిలోని జర్నలిస్టు కాలనీలో గల ఆయన నివాసానికి వెళ్లి లక్ష్మణ రావు భౌతిక కాయంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, రాష్ట్ర నాయకులు కె.పాండురంగారావు లు కూడా లక్ష్మణ రావు భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న లక్ష్మణ రావు సతీమణి లక్ష్మీప్రసన్న,కుమారుడు శరత్ చంద్ర లను ఓదార్చారు.



సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్,రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, సహ జర్నలిస్టులు రమణ్ రావు, మహారధి దయానంద్,యాజులు,
శ్రీనివాస్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. సాయంత్రం ఫిలిం నగర్ లోని మహాప్రస్థానంలో లక్ష్మణ రావు అంత్యక్రియలు జరిగాయి.

లక్ష్మణరావు సేవలు మరువలేనివి
**-మామిడి సోమయ్య**

సీనియర్ పాత్రికేయులు టీకే లక్ష్మణ రావు అత్యంత సౌమ్యుడని, పత్రికారంగంలో ఆయన సేవలు మరువలేనివని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కొనియాడారు. దాదాపు నలభై ఏళ్లకు పైగా జర్నలిజం వృత్తిలో పలు ప్రముఖ పత్రికల్లో పని చేసిన లక్ష్మణ రావు ఎంతోమంది జర్నలిస్టులకు చేయూతనిచ్చారని, అనేక మందికి అక్షరాలు నేర్పించి ఉత్తమ జర్నలిస్టులుగా తీర్చిదిద్దారని అన్నారు.ఉదయం, వార్త, సాక్షి దినపత్రికల్లో ఉన్నత పదవుల్లో పనిచేసిన ఆయన ఎంతో మంది జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన నిలిచి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపనకు తోడ్పడ్డారని ఆయన గుర్తు చేశారు. లక్ష్మణ రావు మరణం పత్రికా రంగానికి, జర్నలిజం వృత్తికి తీరని లోటని పేర్కొంటూ నివాళులర్పించారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధరల నిర్ణయం

**- రైతులకు కీలకంగా మారిన నూతన సంవత్సరానికి ముందు మార్కెట్ పరిస్థితి**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 31**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పత్తి ధరలను అధికారికంగా నిర్ణయించడం జరిగింది. నూతన సంవత్సరానికి ముందు రోజు కావడంతో రైతులు పెద్ద ఎత్తున తమ పత్తి పంటను మార్కెట్‌కు తరలించగా, మార్కెట్ ప్రాంగణం ఉదయం నుంచే కొనుగోలు%-%అమ్మకాల సందడితో కిటకిటలాడింది.
తేది : 31%-12-%2025 (బుధవారం)
ఈ రోజున జమ్మికుంట మార్కెట్‌కు పరిసర మండలాలు, గ్రామాల నుంచి రైతులు తమ పంటను వాహనాల్లో



తీసుకువచ్చారు. తెల్లవారుజామునే మార్కెట్‌కి చేరుకున్న రైతులు ధరలపై ఆసక్తిగా ఎదురుచూశారు. మార్కెట్ కమిటీ అధికారులు పత్తి నాణ్యతను పరిశీలించి, బరువు ఆధారంగా ధరలను నిర్ణయించారు.
మార్కెట్‌కు వచ్చిన పత్తి వివరాలు
కాటన్ విడి పత్తి :
మార్కెట్‌కు వచ్చిన మొత్తం క్వింటాళ్లు : 203
మార్కెట్‌కు వచ్చిన వాహనాలు : 23
నాణ్యత ఆధారంగా నిర్ణయించిన ధరలు :
గరిష్ఠ ధర : రూ. 7,400
మధ్యస్థ ధర : రూ. 7,200
కనిష్ఠ ధర : రూ. 6,900
నాణ్యత ఉన్న పత్తికి గరిష్ఠ ధర లభించగా, సాధారణ నాణ్యత ఉన్న పత్తికి మధ్యస్థ ధర, తక్కువ నాణ్యతకు కనిష్ఠ ధర నిర్ణయించినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. ధరలు ఆశించిన స్థాయిలో లేకపోయినా, ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుంటే సరాసరి ధరలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.
కాటన్ బ్యాగ్స్ :
మార్కెట్‌కు వచ్చిన క్వింటాళ్లు : 00
మార్కెట్‌కు వచ్చిన రైతులు : 00
నిర్ణయించిన ధరలు : నిల్
ఈ రోజున కాటన్ బ్యాగ్స్ రాకపోవడంతో వాటికి ధరలు నిర్ణయించలేదని మార్కెట్ వర్గాలు స్పష్టం చేశాయి.
రైతుల స్పందన
మార్కెట్‌లో ధరలపై రైతులు మిశ్రమ స్పందన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు నాణ్యమైన పత్తికి మంచి ధర రావడంతో సంతృప్తి వ్యక్తం చేయగా, మరికొందరు సాగు ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈ ధరలు సరిపోవడం లేదని వాపోయారు. పత్తికి మరింత మద్దతు ధర పెంచాలని, ప్రభుత్వ జోక్యం ఉండాలని రైతులు డిమాండ్ చేశారు.
మార్కెట్ కమిటీ అభిప్రాయం
వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు, కొనుగోలు దారుల డిమాండ్, నాణ్యతను బట్టి ధరలు నిర్ణయించబడినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పత్తి రాకలు పెరిగితే ధరల్లో మార్పులు ఉండే అవకాశం ఉందని కూడా వెల్లడించారు.
మొత్తంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో నూతన సంవత్సరానికి ముందు జరిగిన ఈ పత్తి ధరల నిర్ణయం రైతులకు దిశానిర్దేశం చేసే అంశంగా, మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకునే కీలక సమాచారంగా మారింది. రైతులు భవిష్యత్ ధరలను గమనిస్తూ, తమ పంట విక్రయంపై నిర్ణయం తీసుకునే పరిస్థితి నెలకొంది.

# బండి సంజయ్ కు వినతిపత్రం సమర్పించిన జాడి బాల్రెడ్డి

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 31**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో రేకుర్తి పట్టా భూములు రిజిస్ట్రేషన్ చేయాలని ,అలాగే రేకుర్తి భూములను నిషేధిత 22 (A) లో చేర్చడాన్ని వెంటనే తొలగించే విధంగా గ్రామ రైతులకు పట్టాదారులకు ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇస్తూ అదే విధంగా గత సంవత్సరం నుండి రైతులు భూములు కొనుగోలు చేసుకుని వ్యవసాయము చేసుకుంటూ నివసిస్తున్నారని తెలిపారు .కొనుగోలు చేసిన రైతులు అవసర నిమిత్తం ప్లాట్లుగా విభాజించుకొని అమ్ముకున్నారు అని ,ఇప్పుడు రేకుర్తి పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడాన్ని



తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారనీ ,వెంటనే పట్టా భూములను రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని విన్నపించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు ,మాజీ కార్పొరేటర్ ఏదుల రాజశేఖర్ ,ఐక్యవేదిక కన్వీనర్ పాశం మోహన్ రెడ్డి, బండ రమణ రెడ్డి, అందే శ్యాంసుందర్, గోదరి నరేష్, రవీందర్ ,పచునూరి నరేందర్, ఆకుల క్రిష్ణ, పిచర విష్ణు, ప్రసాద్ రావు, మధవ రావు, తదితరులు పాల్గొన్నారు

## విద్యా ప్రమాణాల పెంపుకు కు కృషి చేస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**●ఉపాధ్యాయుడు భోగా వెంకటసుబ్బయ్య పదవి విరమణ సభలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

ఒంటిమిట్ట, తెలుగు వెలుగు న్యూస్, డిసెంబర్ 31:
విద్యార్థులకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పించి మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలు పెంపుకు కృషి చేస్తున్నారని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. భోగా వెంకటసుబ్బయ్య. పదవీవిరమణ సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి చమ్మర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ, విద్యామంత్రి నారాలోకేష్ విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు యూనిఫామ్ వంటి అన్ని సదుపాయాలు ఉచితంగాకల్పించి విద్యా ప్రమాణాలు పెంపుకు కృషి చేస్తున్నారన్నారు విద్యార్థులకు విద్యాభ్యాసం అనంతరం వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు




కల్పించాలని కూడా కృషి చేస్తున్నారన్నారు"పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి అన్నారుభోగా వెంకటసుబ్బయ్య విద్యార్థిని విద్యార్థుల ఉన్నతికి అంకిత భావంతో అహర్నిశలు సేవలందించారు. అందరి మన్ననలు పొందిన ఈ గొప్ప ఉపాధ్యాయుడికి మా హృదయపూర్వక అభినందనలు" అని పేర్కొన్నారు.విద్యా సేవలో అసాధారణ కృషి చేశారు. అర్ధరాత్రి కూడా పాఠాలు తయారు చేసుకుని, విద్యార్థులకు నాణ్య విద్యను అందించడంలో భోగా వెంకటసుబ్బయ్య ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి – 2 డాక్టర్ వల్లూరి బ్రహ్మయ్య ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ , ఉపాధ్యాయులు ఖాజా మోదిన్, రౌఫ్ భాష, సంధాని భాష పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు భోగా వెంకటసుబ్బయ్య ని సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం సరస్సుగా సాగింది. విద్యార్థులు పాటలు, కవిత్వాలు ప్రస్తుతం చేసి ఆనందం అందించారు.ప్రజాసేవలో అంకిత జీవితం భోగా వెంకటసుబ్బయ్య కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే కాదు, గ్రామీణ ప్రజల ప్రగతికి అంకితుడు. ఒంటిమిట్ట మండలంలో విద్య, సామాజిక సేవల్లో ఆయన కృషి అపారం. పదవీవిరమణ తర్వాత కూడా ప్రజాసేవలో ఆయన పాల్గొంటారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నేత ఎస్వి రమణ, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, భోగ శంకరయ్య, భోగా శ్రీహరి, భోగా గీతాదేవి, కట్టా సుబ్బరాయుడు తుమ్మలగుంట ఈశ్వరయ్య, రోశయ్య, బుజ్జి, ఎంపీటీసీ సుంకేసుల భాష, గజ్జల శ్రీనివాసుల రెడ్డి, చింతగింజల సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ నరసింహులు కత్తి చంద్ర, టిడిపి నేతలు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటాం.

**●ఒంటిమిట్ట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య**

ఒంటిమిట్ట, తెలుగు వెలుగు న్యూస్, డిసెంబర్ 31:
ఒంటిమిట్ట మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృత నిశ్చయంతో పార్టీల ప్రమేయం లేకుండా తెలుగుదేశం పార్టీ పక్షాన పనిచేస్తామని తెలియజేస్తూ, మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను మండల టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తెలుపడం జరిగింది. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, 20 25 సంవత్సరములో అనేక సమస్యలు అధికారుల



ముందుకు వచ్చినప్పటికీ కొన్ని సమస్యలు సాంకేతిక కారణాలతో పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ముఖ్యంగా రెవిన్యూ శాఖ పరిధిలో గత జగన్ రెడ్డి ప్రభుత్వ హయాం నుండి సులువుగా పరిష్కరించాల్సిన అనేక సమస్యలు రాజకీయ కారణాలతో పరిష్కారానికి నోచుకోలేదని కొమరా వెంకట నరసయ్య అన్నారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వం అందించే అన్ని రకాల పథకాల ద్వారా అందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా 2026 సంవత్సరంలో చంద్రబాబు గారి ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యాచరణ పథకాన్నిరూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సాంకేతిక కారణాలు చూపిస్తూ దాటవేత ధోరణితో అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వల్ల పార్టీ కార్యక్రమాలు సామాన్య ప్రజలకు అందుబాటు కావడం లేదన్నారు.పార్టీ పరంగా తమ దృష్టికి వచ్చిన సమస్యను ఆ శాఖల అధికారులకు తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను కొమరా వెంకట నరసయ్య తెలిపారు.

## ఉత్తర ద్వారం దర్శనతో పునర్జన్మ ఉండదని మెక్షం లభ్యం.

**●భక్తులకు కోటి జన్మల పుణ్య ప్రదాయం...**
**●దేవతలు అందరూ దివి నుంచి భూవికి వస్తారని అందుకే ముక్కోటి ఏకాదశి పేరు.**
**●ఉత్తర ద్వారమే వైకుంఠ ద్వారం.**
**●ముక్కోటి అంటే 33 కోట్ల దేవతలని ఉద్దేశించి.**
**●ముక్కోటి దినం మహిమాన్విత దినం.**
**●విష్ణుమూర్తి గరుడ వాహనదారుడై ఉత్తర ద్వారానే భక్తులకు దర్శనం.**
**●యోగనిద్ర నుంచి మేల్కొని విష్ణు ,శ్రీదేవి, భూదేవిలు ఈ దినం వైకుంఠానికి తిరిగి వచ్చారట....**

కుందుర్పి, డిసెంబర్,31,తెలుగు వెలుగు న్యూస్
ఉత్తర ద్వారంచే భక్తులు మహావిష్ణువు ను దర్శించుకొంటే వారికి పునర్జన్మ ఉండదని మెక్ఛం లభ్యం అవుతుందిని పురాణాలు చెబుతున్నాయి. వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ దినం చెన్నకేశవ, విష్ణుమూర్తి, కలియగా వెంకటేశ్వరుడిని,పరమేశను ఎవరైతే భక్తులు భక్తిశ్రద్ధలతో నియమనిస్తితో కొలిచి ఉత్తర ద్వారం ప్రవేశించి స్వామి వారిని దర్శిస్తారో వారికి పునర్జన్మ ఉండదని మెక్ఛం లభ్యం అవుతుంది అని పురాణాలు చెబుతున్నాయి. ఈ దరశనం చేసిన



పుణ్యప్రదాయం, సర్వపాపాల పరిహారం చెందుతాయని మోక్షం లభిస్తుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం కలదు. మంగళవారం మండల కేంద్రమైన కుందుర్పిలో కోట లక్ష్మీనరసింహ, పేట చెన్నకేశవ, కొధండ రామ స్వామి ఆలయాలలో ఆశాడ శుద్ధ ఏకాదశి సందర్భంగా. వైకుంఠ ముక్కోటి ఏకాదశి నా స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలు అర్చకులు కార్తీక సుబ్రహ్మణ్యం శాస్త్రిలు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలత స్వామి వారికి వివిధ రకాల పూలమాలతో పీతాంబరాలతో సుందరంగా అలంకరించారు. చెన్నకేశవ విష్ణుమూర్తి కోదండరామ లక్ష్మణ సీత వెంకటేశ్వర భూదేవి శ్రీదేవి విగ్రహాలను భక్తులను తెల్లవారుజామున 5 గంటలకే పూజలు కార్యక్రమాలు చేసి తమ భక్తి భవాని నియమనిస్తే భక్తిశ్రద్ధలతో చాటుకున్నారు. అంతకుముందు ఆలయాలను మామిడి అరటి కొబ్బరి పచ్చని తోరణాలతో శోభాయమానంగా ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయంలో అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో భక్తి గీతాలు అనిపించి భజన కార్యక్రమాలు చేపట్టారు. చెన్నకేశవ విష్ణుమూర్తి పేట లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని భక్తులు వరుస క్రమంలో నిలిచేలా భారలు తిరేలా కిటకిటలాడారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి అర్చకులు, ఆలూరి,



నరేష్ మహేష్ సర్పంచ్ భర్త రామమూర్తి గ్రామస్తులు పాల్గొన్నారు. యోగ నిద్రలోకి వెళ్లిన విష్ణువు కార్తీక శుద్ధమే ఏకాదశి రోజు యోగనిద్ర నుంచి మేల్కొని శ్రీదేవి భూదేవి సమేతంగా ఏకాదశి రోజు వైకుంఠనికి తిరిగి వచ్చారట. అప్పుడు ముక్కోటి దేవతలు ఉత్తర ద్వారం చెంత నిలిచి స్వామి దర్శనం చేసుకున్నారని ఈ కారణంగా అన్ని ముక్కోటి ఏకాదశి పెద్దలు పిలుస్తుంటారని చెబుతారు. విష్ణుమూర్తి గరుడ వాహనదారుడై ఉత్తర ద్వారాన భక్తులకు దర్శనం ఇస్తారు. ముక్కోటి అంటే 33 కోట్ల దేవతలని ఉద్దేశించి.ఈ ధనుర్మాసంలో ఇటువంటి ఏకాదశలో మాసానిక రెండు ఏడాదికి 24 అధికమాసం అయితే 26 వస్తాయి. అప్పటి స్వర్గ ద్వారాలు నుంచి ప్రవేశించి ధనుర్మాసంలో ప్రారంభం నుంచి తెరిస్తాయని పురాణ వచనం. ఆరు నెలల రాత్రి దీని ప్రకారం దేవతలు వైకుంఠ ఏకాదశి నాడు ధక్షణాయనం ఉత్తర ద్వారం పుణ్యానికి చీకటి రాత్రి వెలుగు పగటికి వచ్చారు. ఈ దివ్య సుందర రూపిని దర్శించుకోవడం దేవతలందరూ దివి నుంచి భూమికి వస్తారని అందుకే ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చింది. ఉత్తర ద్వారమే వైకుంఠ ద్వారం విష్ణుమూర్తి సన్నిధిలో ఆవు నెయితో దీపం వెలిగిస్తే సర్వపాపాలు హరించి అజ్ఞానమనే చీకట్ల తొలగించేలా విముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అక్కయ్య బుట్టి.

తెలుగు వెలుగు న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం నూతన సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా మాల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి అక్కయ్య బుట్టి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి ఆనందం ఆరోగ్యం సౌభాగ్యాలు తీసుకురావాలని కోరుకున్నారు.
గత ప్రభుత్వంలో రద్దు అయిన దళిత బహుజనుల కొరకు ఏర్పాటుచేసిన కార్పొరేషన్ల ద్వారా నిధులను విడుదల చేయకపోవడంతో వారి స్వయం ఉపాధి లేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనైనా మాల కార్పొరేషన్ ద్వారా నిధులను విడుదల చేసి వారి అభ్యున్నత కొరకు పాటుపడాలని కోరుకుంటున్నారు. గత ప్రభుత్వంలో రద్దయిన సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించి వారి అభ్యున్నతి కొరకు వారి జీవితాలలో వెలుగులు నింపాలని తెలిపారు. దళితుల అభ్యున్నతి కొరకు పోరాటాలు చేసే సంఘాలకు, రాజకీయ పార్టీలకు మాల ఐక్య వేదిక తరపున వారి పోరాటాలలో పాల్గొనటానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. ప్రజల పక్షాన పోరాట కొనసాగుతుందని మాల ఐక్య వేదిక ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

తెలుగు వెలుగున్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి,డిసెంబర్:31
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%
%నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, శాంతి సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత



పక్కనపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి, నిలిపివేసిన సంక్షేమ పథకాలను పునఃప్రారంభించి, పేదల జీవితాల్లో మళ్లీ వెలుగులు నింపాలని ఈ నూతన సంవత్సరంలో కోరారు. ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని, అనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## మదనపల్లి ప్రజల ఆకాంక్ష మదనపల్లి జిల్లా




**మదనపల్లిని జిల్లాగా ప్రకటించాలని, బి ఎస్ పి , సిపిఐ ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

తెలుగు వెలుగు న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-
చంద్రబాబు నాయుడు గారు అధికారంలో లేనప్పుడు మదనపల్లి మినీ మహానాడులో మరియు ఎన్నికల ప్రచారంలో పుంగనూరు, పీలేరు, తంబళ్లపల్లి మరియు మదనపల్లి నియోజకవర్గాలతో మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు తన కుటిల రాజనీతితో దుర్బుద్ధితో మదనపల్లి ప్రజలను వెన్నుపోటు పొడిచారు. అటు రాజంపేట మరియు రాయచోటి కోడూరు ప్రజలను కూడా ఏ మార్చడం తో పాటు అన్నమయ్య జిల్లాను విచ్ఛిన్నం చేసి జిల్లా కేంద్రం మదనపల్లి గా మార్చిన ఘటనపై బీఎస్పీ మరియు సిపిఐ పార్టీ మరియు ఇతర నాయకులు కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద సంఖ్యలో ధర్నాకు దిగారు. సిపిఐ అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ మీ రాజకీయాలకు పావులుగా జిల్లా కేంద్రాలు మార్పు చేస్తూ పోతే వచ్చే ప్రభుత్వం మదనపల్లి కేంద్రాన్ని రాయచోటికి మార్చదన్న గ్యారెంటీ ఏమిటి ఇలాగే కొనసాగుతూ పోతే సుపరిపాలని ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించాడు. అందుకే వెంటనే మాట ఇచ్చిన ప్రకారం నాలుగు నియోజకవర్గాలతో మదనపల్లి కేంద్రంగా మదనపల్లె జిల్లాను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఈ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే కూటమి నాయకులు జిల్లా సాధించామని చంద్రబాబు నాయుడు వీరుడు సూర్యుడు అని పాలాభిషేకాలు స్థానిక పాఠశాలలు నిర్బంధంగా సెలవు ప్రకటించి ర్యాలీలు విజయోత్సవాలు ఎలా జరుపుకుంటారని విమర్శించారు.

## అన్నమయ్య జిల్లా మదనపల్లెలో విషాదం: పాము కాటేసి తండ్రి మృతి కొడుకు పరిస్థితి విషమం






తెలుగు వెలుగు న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-
అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలంలో బుధవారం ఉదయం విషాదకర ఘటన వెలుగు చూసింది. మదనపల్లికి చెందిన ఓ రాజకీయ నాయకుడి మామిడి తోటలో 40ఏళ్లుగా తోటకు కాపలా ఉంటున్న చౌడేపల్లి మండలం, బోయకొండ ఎండపల్లికి చెందిన, ఎరుకల నరసింహులు(56), అతని కొడుకు రాజు(36)లతో పాటు వారి కుటుంబీకులు మరో ఆరుగురు ఉండేవారు. మంగళవారం తోటకు ఆనుకుని వెళుతున్న వంకకు చేపల వేటకు మంగళవారం వెళ్లగా ఓ పాము కాటేసింది. దీంతో నరసింహులు మృతి చెందగా అతనికొడుకు రాజు పరిస్థితి విషమంగ ఉంది.

## మదనపల్లి టేకులపాళ్యం ఘాట్ రోడ్డులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల సామాగ్రిని ట్రాక్టర్ బోల్తా: ఇద్దరు తమిళ కూలీల పరిస్థితి విషమం

తెలుగు వెలుగు న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-
అన్నమయ్య జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలు ఏర్పాటు కోసం ఇనప సామాగ్రిని తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు తమిళ కూలీలు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. బుధవారం సాయంత్రం జరిగిన ఘటనకు సంబంధించి, స్థానికుల కథనం. మదనపల్లి మండలం, బొమ్మన చెరువు గ్రామం, టేకులపాళ్యం వెళ్లే ఘాటు రోడ్డులో ట్రక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తమిళులు తీవ్రంగా గాయపడి కోమాలోకి చేరుకున్నారు.




తెలుగు-వెలుగు
గురువారం జనవరి 1 2025

# స్వామిత్వ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ

### మండల కన్వీనర్ మేడా శంకర్

**సత్య సాయి జిల్లా కదిరి తాలూకా తలపుల మండలం తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 31**





కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు ఈ రోజున తలుపుల మండలం పెద్దన్నవారిపల్లె గ్రామంలో జరిగిన స్వామిత్వ కార్యక్రమంలో పాల్గొని ఆ పథకం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం జరిగింది. దానితోపాటు పెన్షన్ గురించి మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు గాను ఒక పెన్షన్ దారునికి ఒక 1,50,000/-వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగింది. కానీ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతినెల 4000 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాల గాను 2,40,000/- వేల రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది కాబట్టి గత ప్రభుత్వానికి మన కూటమి ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం 90,000/- రూపాయలు ఉందని ఈ సమావేశంలో క్షుణ్ణంగా ఈ సమావేశంలో వివరించడం జరిగింది...

అమ్మ ఒడి-తల్లికి వందనం

గత ప్రభుత్వం అమ్మబడి పేరుతో కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ఇవ్వడం జరిగింది. కానీ మన కూటమి ప్రభుత్వంలో కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నారో వారి అందరికీ తల్లికి వందనం పేరుతో ఇవ్వడం జరిగింది...

రైతు భరోసా-అన్నదాత సుఖీభవ

గత ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఒక్కో రైతుకి 7500 చొప్పున ఇవ్వడం జరిగింది.. కానీ మన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో ఒక్కో రైతుకి 14 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది. ఈ విధంగా ప్రతి పథకంలో కూడా ఎంతో వ్యత్యాసంతో ప్రజలకు గత ప్రభుత్వం మోసం చేసిన విషయాన్ని వివరిస్తూ మనకూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను అభివృద్ధిని సవివరంగా వివరించడం జరిగింది...

## సమాజానికి మానవత్వ పాఠం వృద్ధులకు చేయూతనిచ్చిన నారాయణ విద్యార్థులు..

**తెలుగు వెలుగున్యూస్:అనపర్తి, క్రరిదుర్గారెడ్డి, డిసెంబర్:31**





తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంచడానికి ఏ జి ఏమ్ షేక్ అలీషాగారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సర్వీస్ క్లబ్ లైఫ్ స్కిల్స్ లో భాగంగా ప్రిన్సిపాల్ నందకుమార్ విద్యార్థులతో కలసి మళ్ళంపూడిలో ఉన్న వృద్ధాశ్రమమును సందర్శించారు. అనంతరం అక్కడ ఉన్న వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంపిణి చేశారు. చదువుతో పాటు ఇలాంటి సేవా లక్షణాలు అలవర్చుకొని సాధ్యమైనంత వరకు సహాయం చేయాలనీ ఏ జి యేమ్ అలీషా విద్యార్థులకు తెలియజేయగా, ప్రిన్సిపాల్ నందకుమార్ వారిని అభినందించారు.

ఈ కార్యక్రమములో అర్ ఎస్ టి రాధాకృష్ణ , సాఫ్ట్స్కిల్ మెంటార్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్స్ వెంకటరమణ,దివ్య శ్రీ, ఏవో ఆనంద్ కుమార్, ఏడి హరీష్, మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీనివాసుని గ్రామోత్సవం.

**తెలుగు వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 31 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు బుధవారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు. తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు. అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# నట్టల ముప్పు నుంచి ప్రజలకు ఊరట

### ●హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో విస్తృత నివారణ కార్యక్రమం

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా డిసెంబర్31**



వర్షాకాలం వలన నట్టల విపరీత పెరుగుదలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని గ్రామ పరిధిలో నట్టల నివారణకు విస్తృత స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల ప్రాణారోగ్యాలను కాపాడాలనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ, పశు సంవర్ధక శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గ్రామంలోని నివాస ప్రాంతాలు, కాలువలు, చెరువుల చుట్టుపక్కల ప్రాంతాలు, పశువుల షెడ్లు, వ్యవసాయ భూముల సమీపంలో నట్టలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి శాస్త్రీయ పద్ధతిలో మందుల పిచికారీ చేపట్టారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు నట్టల వల్ల తీవ్రంగా ప్రభావితమవుతున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

నట్టల కారణంగా చర్మ వ్యాధులు, రక్తస్రావం, జ్వరం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేయరాదని ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా నట్టల పెరుగుదలను అరికట్టవచ్చని అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ముఖ్యమని, వర్షాకాలంలో వ్యాధుల నివారణకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి, శుభ్రత పాటించడం ద్వారా గ్రామాన్ని ఆరోగ్యకరంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అంబి రాజేష్, జూనియర్ వెటర్నరీ బత్తిని క్రాంతి కుమార్,మాజీ సర్పంచ్ పొలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల సాయి బాబా, వార్డ్ మెంబెర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన కూటమి నాయకులు.

**తెలుగు వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 31 ద్వారకాతిరుమల.**





గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆదేశాల మేరకు ద్వారకాతిరుమలలో బుధవారం ముందుగానే పెన్షన్లు , రెండు స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ, ద్వారకాతిరుమల మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి ) ,సర్పంచ్ కుంటం స్వర్ణలత, జనసేన పట్టణ అధ్యక్షులు కోట అంజిబాబు, బీజేపీ పట్టణ అధ్యక్షులుమెట్టపల్లి మాణిక్యాలరావు, టీడీపీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు రావు, ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు, వీసం నాగు ,తాటి చిన్ని బొండాడ స్వామి, కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పాటు చేసిన సందర్బంగా మదనపల్లి లో కృతజ్ఞత ర్యాలీ

**తెలుగు వెలుగు న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-**






రాష్ట్రంలో జిల్లా ల పునర్విభజన పూర్తి అవ్వడంతో తుది జిఓ తో అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెలో చేయడంతో మదనపల్లిలో సంబరాలు జరిగాయి. కూటమి నాయకులు టిడిపి, జనసేన మరియు బిజెపి నాయకులు మరియు ప్రజల సహకారంతో కలెక్టర్ ఆఫీస్ మరియు మిషన్ కాంపౌండ్ నుంచి స్థానిక బెంగళూరు బస్టాండ్ వరకు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు ఇందులో ముఖ్య నేతలు స్థానిక ఎమ్మెల్యే ఎం షాజహాన్ భాష మరియు పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు మరియు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలతో మదనపల్లె మార్మోగింది.

# మదనపల్లిలో ఏర్పాటు అయిన అన్నమయ్య జిల్లా కార్యాలయం కొత్త బోర్డులు

**తెలుగు వెలుగు న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-**

మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా బుధవారం ఉదయం ఏర్పాటయింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆఫీసుకు రాను ఉండడంతో కలెక్టరేట్ కొత్త స్టికర్ బోర్డులను తొలగించి అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ బోర్డు కనిపించేల స్టిక్కర్లను తొలగించారు. దీంతో మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా రూపుదిద్దుకోవడం జరిగింది. బుధవారం నుంచి కొత్త జిల్లా మదనపల్లె నుండి కలెక్టర్ ఎస్పీ ఇతరత్రా కార్యకలాపాలు సాగనున్నాయి.

# కష్టపడే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!

**తెలుగు వెలుగు న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31**



తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానంతో గుర్తింపు ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను వివరించి, స్థానిక సమస్యలను యాప్ ద్వారా పార్టీకి తెలియజేసిన బూత్, యూనిట్, క్లస్టర్, గ్రామ, వార్డు ఇంచార్జ్ లకు, నాయకులు, కార్యకర్తలకు బుధవారం పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది జూలై మాసంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కార్యకర్తల సమిష్టి కృషితో మాచర్ల నియోజకవర్గం టాప్ -5 లో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. పార్టీ ఉన్నతి కోసం పాటుబడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 116 మందికి పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సంతకం చేసి పంపిన ప్రశంస పత్రాలను కార్యక్రమంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను పరిష్కరించుట కొరకు తహసిల్దార్ తో పాటు వెళ్లిన కూటమి నాయకులు





**సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 31**

తలుపుల మండలం గొల్లపల్లి తాండ దగ్గర రోడ్డు విస్తరణకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందడంలో వాళ్లకు ఉన్నటువంటి సందేహాలను తహసిల్దార్ గారు అధికారికంగా జరిగిన ఆర్థిక లావాదేవీలను వివరించడం జరిగింది. సాగులో ఉన్న రైతుల భూములను వేరే వారు తమ పేరిట ఆన్లైన్ చేయించుకోవడం వల్ల అసలైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందడం లేదని ఎమ్మార్వో గారికి మండల కన్వీనర్ మేడా శంకర్ వివరించడం జరిగింది అందుకుగాను అసలైన లబ్ధిదారులకి న్యాయం చేకూరుస్తామని ఈ కార్యక్రమంలో హామీ ఇవ్వడం జరిగింది అందుకు గొల్లపల్లి తండావాసులు అందరూ సంతోషం వ్యక్తం చేయడమైనది.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ దేరంగుల గంగరాజు, గౌడ సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలం గౌడ్, యూనిట్ ఇన్చార్జ్ ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు జయరాం నాయక్ ,బూత్ కన్వీనర్ నారాయణ నాయక్,మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల రెవెన్యూ సిబ్బంది మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన





### రాష్ట్ర అధ్యక్షులు, పాణ్యం సుబ్రమణ్య స్వామి

**రైల్వే కోడూరు తెలుగు వెలుగు న్యూస్ జనవరి, 01,**

ఆంధ్ర ప్రదేశ్ నూతన సమీకరణ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశి నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్/ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి . ఇ.ఎ, రాష్ట్ర అధ్యక్షులు/జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఉద్యోగుల అందరికీ అలాగే జె డీ యు ఎస్ జాతీయ కమిటీ బృందానికి/అంతర్జాతీయ స్థాయిలో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు దాతలుగా ముందుకు వచ్చి అన్నదానం మరియు వస్తు దానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్న దాతలకు మరియు జీవనజ్యోతి ఆనంద నిలయ శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం దినదినాభివృద్ధి కొరకు ప్రత్యేకంగా కోరుకునే ప్రతి ఒక్కరికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రత్యేకంగా తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చిరుమామిళ్ల మధుబాబు.

**తెలుగు వెలుగు న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31**



పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు తెలుగు రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన కాలపు మధుర స్మృతులతో , సరికొత్త ఆశయాలతో అడుగుపెడుతున్న ఆంగ్ల నూతన సంవత్సరం లో మీ జీవితాలలో సరికొత్త వెలుగులో నింపాలని కోరుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు మరియు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456